నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
ఆదివారం 02 మార్చి 2025 www.navatelangana.com

సీఎంకు పుష్పగుచ్ఛం అందించిన సుప్రజా రెడ్డి

నవతెలంగాణ-జోగిపేట



అందోల్ మండలం మన్సాన్పల్లి గ్రామానికి చెందిన జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఎం.పద్మనాభ రెడ్డి కూతురు సుప్రజా రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించారు. ఏఐజీ హాస్పిటల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ డి. నాగేశ్వర్ రెడ్డికి పద్మ విభూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో వేదిక పైకి సీఎంను పిలవగానే ఆమె పుష్పగుచ్ఛం అందించారు. సీఎంకు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆమె గురించి పరిచయం చేశా రు. కాగా కార్యక్రమం మొత్తం ఆమె వ్యాఖ్యానం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ఎమ్మెల్యే గడ్డం వివేక్, డాక్టర్లు పిఎస్ రెడ్డి, విష్ణు రెడ్డి పలువురు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్స్ అంశంపై లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం

నవతెలంగాణ-సిద్దిపేట



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్, సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్ పర్సన్ న్యాయసేవాధికార సంస్థ సాయిరామాదేవి ఆదేశాల మేరకు ఐసీఐసీఐ బ్యాంకు సహకారంతో కోర్ట్ భవనములో సైబర్ క్రైమ్స్ అంశం పైన లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించినట్లు డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజలు అప్రమతంగా ఉండాలని తెలిపారు. పర్సనల్ డేటా ఇతరులకు పంపించావద్దని తెలిపారు. సైబర్ క్రైమ్ ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు పోయినప్పటి నుంచి ఒక గంటలోపు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫోన్ చేస్తే డబ్బులు రికవరీ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమములో జడ్జీలు మిలింద్ కాంబ్లె, తరణి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం..
బలమైన ఉద్యమాలను నిర్మిస్తాం



- సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా విస్తృత సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, సమస్యల పరిష్కారం కోసం బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా విస్తృత సమావేశం జిల్లా కార్యాలయం కార్మిక కర్షక భవనంలో శనివారం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చుక్క రాములు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులతో బలమైన ప్రత్యామ్నాయ విధానాలతో ప్రజల ముందుకు వెళ్తామన్నారు. ప్రజాస్వామ్య, లౌకిక వ్యవస్థ పరిరక్షణ కోసం కృషి చేస్తామన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయాలకు, మతాలకు సంబంధం లేదన్నారు. మతం అనేది వ్యక్తిగత విశ్వాసాల మీద ఆధారపడి ఉంటుందన్నారు. దానిని రాజకీయాలు చేయడం ప్రజల్ని మతం పేరుతో విభజించడమేనన్నారు. దేశంలో నిరుద్యోగం, ఆకలి, పేదరికం రోజు రోజుకు పెరిగిపోతుందన్నారు. మరోవైపు సంపన్నులు మరింత సంపన్నులుగా మారుతున్నారని దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసే విధంగా చట్టాల్లో మార్పులు తీసుకొస్తూ ప్రజలపై భారాల మోపుతూ పెట్టుబడుదారులు కార్పొరేట్ శక్తులకు రాయితీలను ఇస్తున్నారని దుయ్య బట్టారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా రానున్న రోజుల్లో ప్రజల్ని సమీకరించి బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన పేరుతో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఏ ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజల్ని అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు అమలు చేస్తున్న ఏ ఒక్కటి కూడా నూటికి నూరు శాతం అమలైంది ఎక్కడా లేదని, ఎంతవరకు ప్రజల్ని మభ్యపెట్టి పాలన సాగిస్తారని ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బలమైన ప్రజా ఉద్యమాలకు రూపకల్పన చేస్తామన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో తమిళనాడు రాష్ట్రంలోని మధురైలో జరుగుతున్న సీపీఐ(ఎం) 24వ జాతీయ మహాసభల్లో దేశంలో ప్రత్యామ్నాయ విధానాలను శాస్త్రీయ పద్ధతిలో రూపొందించి ప్రజల్ని ఐక్యపరిచి ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు. విద్యా, వైద్యం, స్థానిక సమస్యలు త్రాగునీరు, సాగునీరు నిత్యావసర వస్తువుల ధరలు తదితర అంశాలపై స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు. కార్యకర్తలు గ్రామాలలో బస్తీలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సందబోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి , బండ కింద అరుణ్ కుమార్, తాడూరి రవీందర్, అమ్ముల బాల నరసయ్య, తిప్పారపు, శ్రీనివాస్, సింగిరెడ్డి నవీన, బద్దిపడిగ కృష్ణారెడ్డి దాసరి ప్రశాంత్, సందింటి రంగారెడ్డి, మామిడాల కనకయ్య, చల్లారపు తిరుపతిరెడ్డి లింగంపేట ఎల్లయ్య కొంపెల్లి భాస్కర్, ఇప్పకాయల శోభ తదితరులు పాల్గొన్నారు.

మహిళ హత్య కేసును ఛేధించిన పోలీసులు

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ ప్రహరీ పక్కన గతనెల 27న హత్యకు గురైన మహిళ కేసును పోలీసులు ఛేదించారు. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. నందికంది గ్రామానికి చెందిన చెలిమెడ భాస్కర్ అనే వ్యక్తికి మూడు పెళ్లిళ్లు జరిగాయి. చివరగా 2017లో ఓ ముస్లిం మహిళను ప్రేమించి పెండ్లి చేసుకున్నాడు. అయితే అతడు ప్రతీరోజు మద్యం తాగి హింస్తున్నాడని.. ఆమె వదిలేసి వెళ్లింది. ఈ క్రమంలో నందికంది గ్రామానికే చెందిన లక్ష్మితో భాస్కర్‌కు వివాహేతర సంబంధం ఏర్పడింది. అయితే లక్ష్మి కూతురుపై మనస్సు పడిన భాస్కర్.. ఆమెను కూడా పెండ్లి చేసుకుంటానని లక్ష్మికి చెప్పాడు. అందుకు లక్ష్మి ఒప్పుకోలేదు. దాంతో కోపోద్రిక్తుడై దారుణంగా ఆమెను కొట్టి హతమార్చినట్టు పోలీసులు తెలిపారు.

ఖాదీరాబాద్ హెచ్‌ఎం స్వచ్ఛంద ఉద్యోగ విరమణ

నవతెలంగాణ-వట్‌పల్లి



మండలంలోని ఖాదీరా బాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు వి.భాస్కర్‌రెడ్డి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశా రు. ఇంతకుముందు గుమ్మ డిదల ఉన్నత పాఠశాలలో స్కూ ల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి మ్యాథ మెటిక్స్ సబ్జెక్టును బోధించారు. అనంతరం గతేడాది జూన్‌లో వట్‌పల్లి మండలంలోని ఖాదీరాబాద్ పాఠశాలకు ప్రమోషన్ పై ప్రధానోపాధ్యా యు లుగా విధుల్లో చేరారు. 35 ఏండ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న ఆయన.. మరో ఎనిమిది నెలలపాటు సర్వీస్ ఉన్నా.. ముం దస్తుగానే స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. ప్రధానోపాధ్యా యుల ుగా వీధుల్లో చేరినప్పటి నుంచి తనకు అన్ని రకాలుగా సహ కరించిన ఉపాధ్యాయ సిబ్బందికి, ఉపాధ్యాయుల ందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామస్తుల సహకారంతో పాఠశాలకు రోడ్డు బాట

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలోని డీఎన్‌టీ పాఠశాలకు గ్రామస్తుల సహ కారంతో రోడ్డు బాటను తహసిల్దార్ మధుసూదన్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. గత 28 ఏండ్లక్రితం గ్రామానికి ప్రభుత్వం డీఎన్‌టీ పాఠశాలను మంజూరు చేయడంతో గ్రామానికి చెందిన ఓ దాత సహకారంతో పాఠశాల నిర్మాణం కోసం భూమిని ఇవ్వడంతో ప్రభుత్వం పాఠశాలను నిర్మించారు. పాఠశాల చుట్టూ ఖాళీ ప్రదేశం ఉండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆ ఖాళీ స్థలం నుండే పాఠశాలకు వెళ్లేవారు. గ్రామంలో రోజురోజుకు ఇండ్లు పెరగడంతో పాఠశాలకు వెళ్లేందుకు దారి లేకపోవడంతో తను గ్రామస్తుల సహకారంతో పాఠశాల పక్కన ఉన్న గ్రామస్తులను ఒప్పించి రోడ్డు బాటను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాఠశాలకు వెళ్లేందుకు రోడ్డు బాట కోసం భూమి ఇచ్చిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

మండుతున్న ఎండలు.. ఎండుతున్న పంటలు

నవతెలంగాణ-కొండాపూర్



వేసవి రాకముందే ఎండలు మండుతున్నాయి. దాంతో వ్యవసాయ పనులు మందగించాయి. ఎండల ప్రభావం వల్ల ఒక్కసారిగా భూగర్భ జలాలు తగ్గిపోవడం.. బోర్లు పోయకపోవడంతో పంటలు ఎండిపోతు న్నాయి. దాంతో రైతన్నలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండలం లోని గుంతపల్లిలో రామకృష్ణ లీలాకు చెందిన ఎకరం జొన్న పంట గ్రౌండ్ వాటర్ పూర్తిగా అడుగు అంటడంతో ఎండిపోతున్నది. ఈ పంటను తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. రాజయ్య శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం వెంట నే స్పందించి.. బాధిత రైతుకు ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవులు, రాములు రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతి

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

గుర్తు తెలియని మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన సిద్దిపేట పట్టణంలోని దక్కలి కాలనీలో చోటుచేసుకుంది. శనివారం సిద్దిపేట టూ టౌన్ సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట పట్టణంలోని ఓల్డ్ కేసీఆర్ నగర్‌లోని దక్కలి కాలనీలో గల మేర సంఘం భవనానికి చెందిన నీటి సంపులో గుర్తుతెలియని మహిళ మృతి దేహాన్ని శనివారం స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న సిద్దిపేట టూ టౌన్ సీఐ ఉపేందర్, సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. మహిళ వయస్సు సుమారు 25 ఏండ్ల నుంచి 30 ఏండ్ల వరకు ఉంటుందని, సుమారు పదిహేను రోజుల క్రితం మహిళ మృతి చెందినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆత్మహత్యా.. హత్యా.. అన్న కోణంలో టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మహిళ శవం పూర్తిగా కుళ్లిపోయి గుర్తు పట్టని స్థితిలో ఉందన్నారు. ఎవరైనా గుర్తు పడితే సిద్దిపేట టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-పుల్‌కల్

మండల పరిధిలోని ముదమాణిక్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు శనివారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ శంకర్ పాల్గొనగా, ప్రధానోపాధ్యాయులు చందా శ్రీధర్, ఉపాధ్యాయులు రాంచందర్, రవీందర్, శ్వేత, కుమారి, స్వప్న , పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు, అనంతరం ఉపాధ్యాయులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్ జెడ్పీహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి.. తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈఓగా రోహన్, ఎంఈఓగా శివకాశి, హెచ్‌ఎంగా భానుప్రియతో పాటు పలు వురు విద్యార్థులు ఉపాధ్యాయు లుగా వ్యవహరించారు. కాగా ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి మారుతి రాథోడ్ హాజరై మాట్లాడుతూ.. పదో తరగతి వార్షిక పరీక్షలు దగ్గరికి వచ్చాయని.. విద్యార్థులు మంచిగా రాసి ఉన్నత మార ్కులు సాధించాలన్నారు. ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకో వాలన్నారు. కాగా విద్యార్థుల ఉపాధ్యాయులుగా తరగతి గదుల్లో చక్కగా పాఠాలు బోధిం చారని మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృత్, అనంతరావు, ఉదయ్ కుమార్, శాలిని, సాయి కుమారి, విద్యార్థులు ఉన్నారు.

స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి

- వికలాంగులకు సీట్ల కేటాయింపుపై దశల వారీగా ఉద్యమం
- రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం చేయాలి
- మెదక్‌లో ప్రారంభమైన లక్ష సంతకాల సేకరణ ఉద్యమం
- ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య

నవతెలంగాణ-మెదక్ టౌన్



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, మండల పరిషత్, జిల్లా పరిషత్లలో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, జిల్లా కార్యదర్శి కె యశోదలు డిమాండ్ చేశారు. శనివారం మెదక్ పట్టణంలో స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 1 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న లక్ష సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా మెదక్ పట్టణంలో సంతకాల సేకరణ కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ డిసెబుల్డ్ స్టడీస్ రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది (రాష్ట్ర జనాభాలో 12.02 శాతం) వికలాంగులున్నారని తెలిపారు. రాష్ట్రంలో 2024 డిసెంబర్ నాటికి 12769 గ్రామ పంచాయతీలు, 130 మున్సిపాలిటీలు, 13 మున్సిపల్ కార్పొరేషన్స్, 540 మండల పరిషత్లు, 32 జిల్లా పరిషత్లు ఉన్నాయన్నారు. ఇప్పటికే రాజస్థాన్, చత్తీస్గడ్ రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి ప్రత్యేక చట్టాలు చేసి అమలు చేస్తున్నాయని తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ హామీ ఇచ్చిన ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున పంచాయతీ రాజ్ చట్టానికి, మున్సిపల్ చట్టానికి సవరణలు చేసి, ఇద్దరు వికలాంగులను నామినేట్ చేసేందుకు వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018, తెలంగాణ మున్సిపాలిటీ చట్టం 2019లలో సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక చట్టం చేసి వికలాంగులకు అవకాశాలు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల్లో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేస్తే గ్రామ పంచాయతీలలో 25,538 మందికి, మున్సిపాలిటీలలో 260 మందికి, మున్సిపల్ కార్పొరేషన్లలో 26 మందికి, మండల ప్రజా పరిషత్‌లలో 1080 మందికి, జిల్లా పరిషత్లలో 64 మందికి రాజకీయ అవకాశాలు వస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 26,968 మందిని నామినేటెడ్ చేయడానికి అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల్లో వికలాంగులకు (నామినేట్) ప్రాతినిత్యం కల్పిస్తూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం చేసి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్థానిక సంస్థల్లో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయడానికి అసెంబ్లీలో చట్టం చేస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. 2025 మార్చి 1 నుంచి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంతకాల సేకరణ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె యశోద, వర్కింగ్ ప్రెసిడెంట్ వై దుర్గ, జిల్లా ఉపాధ్యక్షులు కిష్టయ్య, భాగ్య, స్వరూప, చంద్రమ్మ జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, లింగం, సత్యమ్మ జయమ్మ, గణేష్, లక్ష్మి, పద్మ, కేశమ్మా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్ ఐఐటి-హైదరాబాద్ పర్యటన సందర్భంగా సుమారు 550 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్టు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఐఐటి-హైదరాబాద్‌లో బందోబస్తుకు వచ్చిన అధికారులతో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడు తూ ఆదివారం భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్ ఐఐటి-హైదరాబాద్ పర్యటన సందర్భంగా సంగారెడ్డి జిల్లా సివిల్, సాయుధ బలగాలు బాంబ్ డిస్పోజల్ టీమ్స్ మొత్తం సుమా రు 550 మంది పోలీసులతో మూడంచెల కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఉపరాష్ట్రపతి భద్రత దృష్ట్యా పాస్‌లు లేనిది ఎవ్వరినీ ఐఐటి కాంపస్ లోనికి అనుమతించడం జరగదన్నారు. అధికారులు సిబ్బంది, తమ కు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించి, ఎలాంటి భద్రత పరమైన సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. అధికారులు సిబ్బంది ప్రతి ఒక్కరితోనూ మర్యాదగా మాట్లా డాలని సూచించారు. క్యాంపస్ విద్యార్థులు తప్పని సరిగా ఐడి తీసుకొనిరావాలని సూచించారు. ఐఐటి క్యాంపస్ నుంచి 5 కి.మీ వరకు డ్రోన్‌లను ఎగురవేయడం నిషేధించడం జరిగిందని, ఎవరైనా డ్రోన్‌లను ఎగురవేసినట్లైతే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ట్రాఫిక్ ఆంక్షలు..

నేడు హైదరాబాద్ వెళ్ళే భారీ వాహనాలు కంది నుంచి శంకర్‌పల్లి మీదుగా హైదరాబాద్ వెళ్లాలని.. రేపు సాయంత్రం వరకు క్రషర్, మొరంతో వాహనాలు సంగారెడ్డిలోనికి అనుమతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, డియస్పీ లు సత్యయ్య గౌడ్, రవీందర్ రెడ్డి రామ్ మోహన్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, జిల్లా ఇన్‌స్పెక్టర్స్, సబ్‌ఇన్‌స్పెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

మిడ్ మానేరు నుంచి నీటిని రంగనాయక సాగర్‌లోకి ఎత్తి పోయాలి

- యాసంగి పంట పూర్తి అయ్యేంత వరకు పంట పొలాలకు సాగు నీటిని అందించాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డినీ ఫోన్‌లో కోరిన హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట నియోజకవర్గంలో పంట పొలాలకు సాగునీళ్లు అందక పంట పొలాలు ఎండిపోతు న్నాయని, మిడ్ మానేరు నుంచి రంగనాయక సాగర్ లోకి నీటిని ఎత్తి పోయాలని రాష్ట్ర నీటి పారు దల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఫోన్‌లో మాట్లాడారు. నియోజక వర్గంలో గత నాలుగు ఏండ్ల నుంచి యాసంగి పంటకు నియోజకవర్గ ప్రాంతంలోని రంగనాయక సాగర్ కాల్వల ద్వారా రైతుల పంట పొలాలకు సాగు నీటిని అందిస్తున్నామని, ఈయేట యాసంగి పంటకాలం పూర్తి అయ్యే వరకు సాగు నీటిని అందించాలని రైతుల పక్షాన కోరారు. రైతులకు పంట రాబడి పెరిగింది. రంగనాయక సాగర్ కింద ఇలా ప్రతి యేటా గణనీయంగా పంట రాబడి పెరుగు తుందన్నారు. ఈ ఏటా 50వేల ఎకరాల పంట ఉన్నదని, రంగనాయక సాగర్‌లో ఇటీవల మీరు 2.4 టీఎంసీల నీళ్లు పంపింగ్ చేశారని, ప్రస్తుతం రంగనాయక సాగర్‌లో 1.5 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు. యాసంగి పంటకు పూర్తి స్థాయిలో నీరు అందాలి. అంటే ఇంకా కనీసం 1 టీఎంసీల నీళ్ల అవసరం ఉన్నాయన్నారు. కావున మిడ్ మానేరు నుంచి రంగనాయక సాగర్‌లోకి వెంటనే నీళ్ల పంపింగ్ చేయాలనీ ఇరిగేషన్ అధికారులను ఆదేశించగలరని విజ్ఞప్తి చేశారు. రైతులు సాగు నీళ్ల లేక పంటలు ఎండి పోయే పరిస్థితి ఉంది. అన్నదాతలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని గుర్తు చేసారు. పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్ట్

- 198 గ్రాముల గంజాయి స్వాధీనం

నవతెలంగాణ-చేర్యాల



గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు చేర్యాల సీఐ ఎల్.శ్రీను తెలిపారు. సీఐ శ్రీను తెలిపిన వివరాల ప్రకారం చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన నీలం చందు, జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన ఏనుగుల బాబు, మహంకాళి రాజేష్ శనివారం చేర్యాలలోని వ్యవసాయ మార్కెట్ వెనుక గంజాయి విక్రయిస్తు తాగుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్, చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేయగా గంజాయి పడేస్తూ పారిపోయే ప్రయత్నం చేయడంతో వెంబడించి పట్టుకొని వారిని విచారించగా హైదరాబాద్ దూల్పేటలో గుర్తుతెలియని వ్యక్తి నుంచి కొనుగోలు చేసి వచ్చినట్లు తెలిపినట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుండి 198 గ్రాముల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. గ్రామాలు, హెూటళ్లు, కళ్ళు డిపోల వద్ద ఇతర ప్రదేశాలలో ఎవరైనా గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు ఏం చేస్తున్నారో ఎక్కడికి వెళుతున్నారో వారి కదలికలపై ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు. గ్రామాల్లో మరే ఇతర ప్రదేశాలలోనైనా గంజాయి కలిగి ఉన్న విక్రయించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ప్రొబిషనరీ ఎస్ఐ మానస రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

- రాష్ట్రస్థాయి స్టూడెంట్ రీసెర్చ్ స్టడీ ప్రాజెక్టుకు రాష్ట్రంలోనే అత్యధిక ప్రాజెక్ట్‌లు ఎంపిక
- అభినందించిన ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్
- విద్యార్థుల ప్రదర్శనకు కావాల్సిన బ్లేజర్లను అందజేత

నవతెలంగాణ-పటాన్‌చెరు



విద్యాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్' రాష్ట్రస్థాయి పోటీలకు పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యా ర్థులు అత్యధికంగా ఎంపికై రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవటం అభినం దనీయమని ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శనివారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శనకు కావాల్సిన రూ.32వేల విలువగల బ్లేజర్లను అందజేశారు. కళాశాల నుంచి మొత్తం 12 రీసెర్చ్ స్టడీ ప్రాజెక్టులు సమ ర్పించగా, వాటిలో 11 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాయని, ఇది రాష్ట్రంలోనే అత్యధికంగా ఎంపికైన ప్రాజెక్టులుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలి పారు. ఈనెల 4, 5, మరియు 6 తేదీల్లో ఈ కళాశాల నుంచి 60 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనబోతు న్నారని, విద్యార్థుల ఘనత అమో ఘమని పృథ్వీరాజ్ ప్రత్యే కంగా అభినందనలు తెలియ జేశారు. అంతేకాక, రాష్ట్రస్థాయి ప్రజెంటేషన్‌కి అవసరమైన బ్లేజర్లను విద్యార్థులకు అంద జేయటంతోపాటు, వారి విజయాన్ని ప్రశంసించారు. ఈ అద్భుతమైన విజయంలో అంకితా భావంతో శ్రమించిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినం దనలు తెలిపారు.

భూకంపాలను తట్టుకునే నిర్మాణాలను రూపొందించాలి

- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో సూచించిన డాక్టర్ దఫేదార్

నవతెలంగాణ-పటాన్‌చెరు



భూకంప నిరోధకంగా కాకుండా, భూకంపాలను తట్టుకోగలిగేలా, లేదా భూకంప నిరోధకతను కలిగి ఉండేలా ఆర్‌సీసీ నిర్మాణాలను రూపొందించాలని షోలాపూర్ లోని ఎన్.కే. ఆర్కిడ్ ఇంజనీరింగ్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ జే.బీ.దఫేదార్ సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వ ర్యంలో 'భూకంపాల సమయంలో నిర్మాణాల పనితీరు, ప్రవర్తన' అనే అంశంపై శనివారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. భూకంప శాస్త్రం ప్రాథమిక అంశాలు, భూకంప నిరోధక నిర్మాణాల రూపకల్పన, జడత్వ శక్తుల అభివృద్ధిపై తన ఉపన్యాసంలో డాక్టర్ దఫేదార్ లోతైన అవగాహన కల్పించారు. భూకంప నిరోధక రూపకల్పన సాధారణ సూత్రాలను విశదీకరిస్తూ, భూకంప శక్తుల కింద రాతి, రీఇన్‌ఫోర్స్డ్ కాంక్రీట్ (ఆర్ సీసీ) నిర్మాణాల ప్రవర్తను వివరించారు. భూకంప నష్టాన్ని తగ్గించడంలో నిర్మాణాత్మక డక్టిలిటీ కీలక పాత్రను నొక్కి చెబుతూ.. 'తీవ్రమైన భూకంపం సంభవించినప్పుడు, ప్రజలు సురక్షితంగా ఖాళీ చేసే అవకాశం ఉందని నిర్ధారించుకోవడం మా ప్రాథమిక లక్ష్యం. దీనిని డక్టైల్ డిజైన్ ద్వారా సాధించవచ్చు. ఇది వైఫల్యానికి ముందు వైకల్యాన్ని తట్టుకునే నిర్మాణం సామర్థ్యాన్ని పెంచ ుతుంది' అని డాక్టర్ దఫేదార్ స్పష్టీకరించారు. ప్రతీ మూలకం ఆన్-సైట్లో తయారు చేస్తారన్నారు కాబట్టి, నిర్మాణాత్మక సమగ్రతను నిర్ధారించడంలో సైట్ ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తారంటూ, ఖచ్చితమైన నిర్మాణ పద్ధతుల ప్రాముఖ్యతను ఆయన మరింత నొక్కి చెప్పారు. భూకంప తీవ్రత గురించి చర్చిస్తూ, మానవులు, జంతువులు ప్రకంపనల అవగాహన, నిర్మాణాత్మక ప్రతిస్పందన, నష్టం పరిధి, పర్యావరణ మార్పులు అన్నీ ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి తీవ్రతలో వైవిధ్యాలకు దోహదం చేస్తాయని డాక్టర్ దఫేదార్ వివరిం చారు. మోడిఫైడ్ మెర్కల్లి ఇంటెన్సిటీ స్కేల్ ఆధారంగా భూకంపాలను వర్గీకరిస్తూ, వాటిని స్వల్ప, మధ్యతరహా, తీవ్ర భూకంపాలుగా ఆయన విశదీకరించారు. డక్టిలిటీని పెంచడానికి అండర్-రీఇన్ఫోర్స్డ్ విభాగాలు, షీర్ వైఫల్యాన్ని నివారించడానికి, భ్రమణ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి దగ్గరగా ఉన్న స్టిరప్‌లు, ఉక్కు బలాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి సరైన రీ-ఇన్ ఫోర్స్ మెంట్ యాంకరేజ్ వంటి ముఖ్యమైన సూత్రాలను డాక్టర్ దఫేదార్ నొక్కి చెప్పారు. భూకంప నిరోధకతకు నిర్మాణ సమగ్రత, డక్టిలిటీ కీలకమని ఆయన పునరుద్ఘాటిస్తూ తన ఉపన్యాసాన్ని ముగించారు. ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ చేపూరి అఖిలేష్ ప్రారంభించగా, కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ అరిజిత్ సాహా వందన సమర్పణతో ముగిసింది.

స్కూల్ బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి

డ్రైవర్ నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



డ్రైవర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలైపోయింది. ఈ సంఘటన గజ్వేల్ పట్టణంలోని ఢిల్లీ వాలా హెూటల్ వద్ద శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానిక సీఐ సైదా కథనం ప్రకారం.. మద్దూరు మండలం సలాక్ పూర్ గ్రామానికి చెందిన తరిగొప్పుల లచ్చమ్మ (61) గజ్వేల్‌లో నివాసముంటున్న తన కొడుకు వద్దకు వచ్చింది. సాయంత్రం ఇంటి అవసరాల కోసం కిరణ షాప్‌కు వచ్చి తిరిగి రోడ్డు దాటుతున్న సమయంలో వెనుక నుంచి స్కూల్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లచ్చమ్మ తల నుజ్జునుజ్జై అక్కడికక్కడే మృతి చెందింది. స్కూల్ బస్సు డ్రైవర్ అతివేగం, అజాగ్రత్త వల్ల ఇంతటి ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు పోలీసులకు వివరించారు. వెంటనే బస్సు డ్రైవర్‌ని అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని సిఐ సైదా తెలిపారు. కాగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా కురగాయల దుకాణాలు ఉండడం వల్ల తరచు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయని స్థానికులు వాపోతున్నారు.



డంపింగ్‌యార్డ్‌కు వ్యతిరేకంగా కొనసాగుతున్న నిరసనలు

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో ప్యారానగర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటును రద్దు చేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 25వ రోజుకు చేరుకున్నాయి. 25వ రోజు మండల వడ్డెర సంఘం సభ్యులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. కాగా మండల జేఏసీ సభ్యులతో రేపు జిల్లా ఉన్నత అధికారులు సమావేశం నిర్వహించనున్నట్టు వారు తెలిపారు. ఇన్ని రోజులుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నా.. ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేకపోవడంతో నేటి నుంచి నిరసనలు ఉధృతం చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. అంతేకాకుండా త్వరలోనే అత్యున్నత న్యాయస్థానాని ఆశ్రయించను న్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల మనోభావాలను పరిగణలోనికి తీసుకొని డంపింగ్ యార్డ్ పనులను నిలిపి వేయాలని విజ్ఞప్తి చేశారు.

సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-కొండాపూర్



మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ శివారులో గల సంయుక్త స్కూల్‌లో శనివారం నిర్వహించిన సైన్స్ ఫెయిర్ వేడుకల్లో సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మాధురి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు కనువిందు చేశాయన్నారు. విద్యార్థుల టాలెంట్‌ని బయటికి తీయడానికి ఇట్లాంటి సైన్స్ ఫెయిర్ ప్రోగ్రామ్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులలో దాగి ఉన్న సాంకేతిక నైపుణ్యాలను వెలికి తీసి వారి ప్రతిభకు పదును పెట్టడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. సైన్స్ ఫెయిర్ నిర్వహించిన సంయుక్త స్కూల్ మేనేజ్మెంట్‌కి శుభాకాంక్షలు తెలిపారు.

జాబ్‌కార్డుల కోసం ఎదురుచూపులు





- 'ఉపాధి' పనులు చేస్తేనే ఆత్మీయ భరోసాకు అర్హులుగా నిబంధన
- దాంతో నూతన జాబ్‌కార్డుల కోసం పెరుగుతున్న ఆసక్తి
- వెబ్‌సైట్ నిలిపివేయడంతో చాలామందిలో నిరాశ..

నవతెలంగాణ-కొండాపూర్

ఉపాధిహామీలో పనిచేస్తూ, భూమి లేని కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేస్తోంది. 2022-23లో కనీసం 20 రోజులు పనిచేసి, భూమి లేని నిరుపేదలను ఈ పథకానికి అర్హులు గుర్తించారు. దాంతో ఉపాధి పనికి వెళ్లడానికి చాలామంది ఆసక్తి చూపు తున్నారు. జాబ్ కార్డులు పొందేందుకు ముందుకు వస్తున్నారు. అయితే నూతన జాబ్‌కార్డులకు సంబంధించిన వెబ్‌సైట్ నిలిపి వేయడంతోపథకంలో చేరే కూలీలకు నిరాశ ఎదురవుతోంది.

మండలంలో ఉపాధి హామీలో 5498 జాబ్ కార్డులుండగా, 9565 మది కూలీలు వారి వీలును బట్టి పని చేస్తున్నారు. అయితే వారిలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 878 మంది అర్హులుగా ఉండగా..265 దరఖాస్తులు వచ్చాయి. గ్రామసభల్లో విచారణ జరిపి అనర్హులను గుర్తించి తొలగించడం, కొత్తగా వచ్చిన ఆర్జీల్లో అర్హులైన వారిని చేర్చి, మార్చిలో వీరికి రూ.12000 చొప్పున నగదు జమ చేయనుంది. అయితే ఈ పథకంలో చేరేందుకు ఉపాధిలో పనిచేయాలనే నిబంధన విధించింది. దాంతో నూతన జాబ్‌కార్డుల కోసం చాలా మంది ఎదురుచూస్తున్నారు.

ఆసక్తి చూపుతున్న భూమిలేని వారు..

ఉపాధి పనుల్లో పాల్గొనాలంటే జాబ్‌కార్డు తప్పనిసరి. దాంతో పాటు భవిష్యత్తులో ఎంపిక కావాలంటే ప్రస్తుతం పథకంలో చేరి పని చేయాలని భూమి లేని నిరుపేదలు ఉత్సాహం చూపుతున్నారు. అయితే ఆత్మీయ భరోసా పథకం అమలుకు శ్రీకారం చుట్టినప్పటి నుంచి కొత్తగా జాబిర్డులను ఇవ్వడం నిలిపివేశారు. దాంతో పాటు చాలా కాలంగా పథకంలో పని చేయకుండా ఉంటున్న జాబ్ కార్డులను సైతం తొలగిస్తూ వస్తున్నారు. గతంలో ఒకరి స్థానంలో మరొకరు పని చేస్తూ వేతనం పొందుతున్నట్టు గుర్తించిన ప్రభుత్వం.. కూలీలకు ఐరిస్ విధానం అమలు చేస్తుండటంతో నకిలీలకు అడ్డుకట్ట పడింది. ప్రస్తుతం కొత్త జాబ్‌కార్డుల మంజూరుకు అవకాశం లేకుండా పోయింది. వ్యవసాయ పనులకు విరామం ఏర్పడగానే గ్రామీణ ప్రజలు ఉపాధి పనులు చేపట్టేందుకు ఆసక్తి చూపుతుంటారు. అయితే కొత్త జాబ్‌కార్డుల మంజూరు ప్రస్తుతం లేకపోవడం, అవకాశం ఎప్పుడు ఇస్తారో తెలియకపోవడంతో కూలీలు అయోమయానికి గురవుతున్నారు. దాంతో వేసవిలో కూలీల సంఖ్య తగ్గే అవకాశమున్నట్టు పలువురు భావిస్తున్నారు.

అక్రమ తవ్వకాలు చేస్తున్న జేసీబీ సీజ్



నవతెలంగాణ-కోహిర్

మండలంలోని ఆయా గ్రామాల్లో అక్రమంగా ఎర్రరాయి, మట్టి తరలింపు యథేచ్ఛగా జరుగుతున్నదని నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. అక్రమ తవ్వకాలు చేపడుతున్న జేసీబీని సీజ్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బాల శంకర్ మాట్లాడుతూ.. అనుమతి లేనిది తవ్వకాలు చేపడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



హనుమంత్‌రెడ్డికి భౌతికకాయానికి నరోత్తం నివాళ్లు

నవతెలంగాణ-న్యాల్‌కల్

కాకిజనవాడ గ్రామ సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ నరోత్తం.. హనుమంత్‌రెడ్డి భౌతికకాయానికి నివాళ్లర్పించారు. ఆయన మృతి తీరని లోటు అని నరోత్తం అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నరోత్తంతో పాటు మాజీ సర్పంచ్ వీరారెడ్డి, మల్లయ్య స్వామి, శివరాజ్, జనార్దన్ రెడ్డి తదితరులున్నారు.



నారాయణ పాఠశాలలో అబాకస్ పోటీలు

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి, వికారాబాద్, శంకర్‌పల్లి, తాండూర్ నారాయణ బ్రాంచ్‌లకు కలిపి జోనల్ లెవెల్ అబాకస్ పోటీలు శంకర్పల్లి నారాయణ బ్రాంచ్‌లో శనివారం నిర్వహించారు. ఈ పోటీల్లో సంగారెడ్డి బ్రాంచ్ విద్యార్థులకు 3 ప్రథమ,2 ద్వితీయ బహుమతులు లభించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం. గోపాల్ రెడ్డి, డీజీఎం. వల్లి కుమార్, ప్రిన్సిపాల్ లక్ష్మణ్, జెడ్‌సిఓ రాధిక, వి తేజస్వి, ఏవో అజయ్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు అందజేత

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లను బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఇమ్రాన్ ఖాన్ అందజేశారు. శనివారం స్థానిక పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారికి అందించారు. సుమారుగా 70 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు ప్యాడ్లు అందించడం పట్ల పాఠశాల ఆధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయి కుమార్ (పింటూ), మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆదర్శ పాఠశాలలో ఫేర్వెల్ పార్టీ

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని పోతులబొగుడ శివారులో గల ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ దీన అధ్యక్షతన శనివారం టెన్త్‌క్లాస్, ఇంటర్మీడియట్ విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ నిర్వహించారు. ఈ ఏడాది ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని విద్యార్థులు పాఠశాలను విడిచి వెళుతున్న సందర్భంగా టెన్త్ క్లాస్ విద్యార్థులు అడ్వాన్సుగా ఫేర్వెల్ పార్టీని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-జోగిపేట



అప్పుల బాధతో చెట్టుకు ఉరి వేసుకుని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జోగిపేట ఎస్సై పాండు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుంటి నాని (25) శుక్రవారం సాయంత్రం ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. శనివారం అందోల్ గ్రామ శివారులోని శ్రవణ్ పొలంలో చెట్టుకు వేలా డుతూ కనిపించాడు. మృతుడి భార్య మహేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉపరాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

- కంది ఐఐటీలో హెలిపాడ్, సమావేశ స్థలం పరిశీలన
- అధికారులు సమన్వయంతో పనిచేసి ఉపరాష్ట్రపతి పర్యటన విజయవంతం చేయాలని సూచన

నవతెలంగాణ-కంది, సంగారెడ్డి



భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్ నేడు(ఆదివారం) కంది శివారులోని ఐఐటి హైదరాబాద్‌కు రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం పర్యటనా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐఐటీ డైరెక్టర్ బివిఎస్ మూర్తితో కలిసి కంది ఐఐటీ లోని హెలిపాడ్, సమావేశ స్థలాన్ని పరిశీలించారు. ఉపరాష్ట్రపతి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు నిర్దేశించాలన్నారు. ముఖ్యంగా వీఐపీ పార్కింగ్, ఎమర్జెన్సీ ఎగ్జిట్, హెలిపాడ్ వద్ద భద్రతా ఏర్పాట్లు, ఐడీ కార్డుల పంపిణీ తదితర అంశాల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశ ప్రాంతంలో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచాలని అంబులెన్స్‌లో అత్యవసర వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ మాధురి, అదనపు ఎస్పీ సంజీవ్ రావు, డీఎస్పీ సత్తయ్య గౌడ్, ఆర్‌డీఓ రవీందర్ రెడ్డి, డీపీఓ సాయి బాబా, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

ఘనంగా ఎంఐఎం ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-జహీరాబాద్

ఎంఐఎం ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఎంఐఎం జెండాలను ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఐఎం నియోజకవర్గ ఇన్చార్జి మహమ్మద్ అత్తర మాట్లాడుతూ.. అబ్దుల్ వాహెద్ ఒవైసీ చాలా కష్టపడి పార్టీ స్థాపించి పేద ప్రజల గొంతుగా నిలిచారన్నారు. అనంతరం సుల్తాన్ సలాఉద్దీన్ ఒవైసీ పార్టీ అధ్యక్షులు అయ్యారన్నారు. ఒకసారి కార్పొరేటర్‌గా.. 5 సార్లు శాసనసభ్యుడిగా, 6 సార్లు పార్లమెంట్ సభ్యులుగా గెలిచారన్నారు. ఆయన ముగ్గురు కొడుకులు అసద్ ఉద్దీన్ ఒవైసీ, రెండో కొడుకు అక్బర్ ఉద్దీన్ ఒవైసీ, మూడో కొడుకు బుర్హాన్ ఉద్దీన్ ఒవైసీలు పార్టీ తరపున ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. అసద్ ఉద్దీన్ ఒవైసీ అధ్యక్షులు అయ్యాక అన్ని కులాల వారిని కలుపుకొని నడుస్తున్నారని.. బాబా సాహెబ్ అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగ రక్షకుడిగా పని చేస్తున్నారన్నారు. ముస్లిమ్ సమస్యలే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ సమస్యల పైన పార్లమెంట్‌లో పోరాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహియుద్దీన్ ఘోరి, మాజీ వైస్ చైర్మన్ అజ్మత్ పాషా, ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ, సంయుక్త కార్యదర్శులు ఆమెర్ బిన్ అబ్దుల్లా, షేక్ ఇలియాజ్ వివిధ వార్డుల అధ్యక్షులు సయ్యద్ మోహిసిన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సిబ్బందికి పెండింగ్ జీతాలు ఇవ్వాలి

సీఐటీయూ ఆధ్వర్యంలో జాయింట్ డైరెక్టర్‌కి వినతి

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్టులోని టీచర్లు, హెల్పర్లకు జనవరి నెల వేతనం ఇప్పటివరకు రాకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. వెంటనే పెండింగ్ వేతనాలు ఇవ్వాలని అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి .జయలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఐసీడీ డైరెక్టర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ.. పోరాడితేనే డిసెంబర్ నెల వేతనాలు వచ్చాయని.. జనవరి నెల వేతనం ఇంకా రాకపోవడం ఏంటని ప్రశ్నించారు. టెక్నికల్ సమస్య ఉంటే డిసెంబర్ నెల ఎలా వచ్చాయని, జనవరి కూడా రావాలి కదా అన్నారు. ఇప్పటివరకు వేతనం ఎందుకు రాలేదని అధికారులను అడిగితే ఏపీజీవీబీ నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారి నందున ఐఎఫ్సి కోడ్ వల్ల ఆలస్యం అవుతున్నాయని సమాధానం చెబుతున్నారే తప్పా..ఇంతవరకు వేతనాలు రాలేదన్నారు. ఇదే రకంగా ప్రతీయేడు కూడా జహీరాబాద్ ప్రాజెక్టు టీచర్లకు, హెల్పర్లకు మార్చి లేదా ఏదో ఒక వేతనాలు నెల ఆలస్యంగానే వస్తున్నాయన్నారు. కాబట్టి వెంటనే పై అధికారులు చొరవ తీసుకొని తక్షణమే వేతనాలు వచ్చే రకంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే రకంగా కూరగాయలు, గ్యాస్ బిల్లులు, మినీ సెంటర్ వాళ్లకు పెరిగిన వేతనాలు ఇవ్వాలనీ, ఫోన్స్, యాప్స్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, యూనియన్ ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి నాగరాణి, నాయకులు జగదాంబ, సబితా, అంజమ్మ, నాగమణి, బుజ్జమ్మ శోభ, బుజ్జమ్మ తదితరులున్నారు.

మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం





నవతెలంగాణ-జహీరాబాద్

మాదిగల రిజర్వేషన్ కోసం పోరాడి అమరులైన వారి త్యాగాలను మరవలేమని సోషలిష్ పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ అన్నారు. మాదిగ అమర వీరుల దినోత్సవం సందర్భంగా ఐబీలో ఉల్లాస్ మాదిగ జహీరాబాద్ ఇంచార్జి ఆధ్వర్యంలో అమరవీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం అబ్రహం మాదిగ మాట్లాడుతూ.. తరతరాలుగా అణిచివేయబడిన కులాలు చైతన్యమై వారి హక్కుల కోసం చేస్తున్న పోరాటమే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం అన్నారు. లక్ష్య సాధనలో భాగంగా 2009 ఫిబ్రవరి 28న గాంధీభవన్ ఘటనలో వీరమరణం పొందిన అమరుల త్యాగం మరువలేని దన్నారు. ఆ అమర వీరుల ఆశయాలు స్మరించుకుంటూ దేశ వ్యాప్తంగా మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్స వం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో జైరాజ్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపా ధ్యక్షులు, కే. నవీన్ కుమార్ మాదిగ, టీంకు జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ,మండల ప్రధాన కార్యదర్శి సుకుమార్, చంద్ర య్య మాజీ సర్పంచ్ మామిడిగి తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : ఎస్సీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరులకు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు కోలకుంద మోహన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పెద్ద గీత మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు, బుచ్చంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఉపాధ్యక్షులు కాశీ పురం ఆంజనేయులు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఐఎమ్ టౌన్ ప్రెసిడెంట్ గౌస్, జున్ను బాయ్, వసీం, జనార్ధన్ మాదిగ, రమేష్ మాదిగ,ప్రసాద్ మాదిగ, నరసింహులుమాదిగ పాల్గొన్నారు.

కట్ట మైసమ్మ జాతర కోసం సిజిఆర్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని గడ్డపోతారం మున్సిపాల్టీ కేంద్రంలో ఈనెల 9 నుంచి 11 వరకు నిర్వహించ తలపెట్టిన స్థానిక కట్ట మైసమ్మ తల్లి జాతర ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నేత గుమ్మడిదల సీజీఆర్ ట్రస్ట్ అధినేత చిమ్ముల గోవర్ధన్‌రెడ్డికి ఉత్సవ కమిటీ ప్రతినిధులు శనివారం ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికను అందజే శారు. ఈ సందర్భంగా సిజిఆర్‌ను, మాజీ జెడ్పీటీసీ కుమార్ గౌడ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 9న కట్ట మైసమ్మ జాతర, 10, 11న రెండ్రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఎల్లమ్మ జాతర నిర్వహణకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిస్థాయిలో జరిగాయన్నారు. భక్తులందరూ పెద్ద సంఖ్యలో జాతర ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకుంటూ జాతర ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మద్దూరి వెంటేష్, లక్ష్మణ్ రావు, దేవయ్య, నారబోయిన కుమార్, నాగరాజు, నారబోయిన శ్రీని వాస్, సత్యనారాయణ, శ్రీరాములు పాల్గొన్నారు.

స్వయం పాలనా దినోత్సవం



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని ఖాదీరాబాద్ ఉన్నత పాఠశాలలో స్వయంపాలనా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వ హించారు. జిల్లా విద్యాధికారిగా శిరీష, మండల విద్యాధికారిగా బీరప్ప, ప్రధానో ఉపాధ్యాయులుగా కృష్ణ, పీఈటీగా గణేష్, ఉపాధ్యాయులుగా శ్రావణి, సాత్విక, మౌనిక, శ్రీలత, సంజయ్ గౌడ్, జవీదు, శ్రావణి, అవి నాష్ మరియు సరస్వతి వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

అల్మాయిపేట పెద్దచెరువుకు నీరు అందించాలి

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని అల్మాయిపేట పెద్దచెరువు కాలువ పూడికతీత పనులు చేపట్టి వ్యవసాయానికి నీరు అందించాలని గ్రామ రైతులు అందోలు తహసిల్దార్ విష్ణుసాగర్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అల్మాయిపేట పెద్దచెరువు నుంచి వ్యవసాయానికి సాగునీరు వస్తుంటే సంగుపేట గ్రామస్తులు మార్గమధ్యలో కాలువలను ధ్వంసం చేసి గ్రామానికి సాగునీరు రాకుండా చేస్తున్నారనీ ఆరోపించారు. ఈ విషయంపై ఇరిగేషన్ అధికారులకు, తహసీల్దారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా.. పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సింగూరు నీళ్లు రాకపోవడంతో వ్యవసాయం చేస్తున్న రైతులందరూ పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి రావడంతో బోర్లలో నీళ్లు కూడా ఎండిపోయిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇరిగేషన్ అధికారులు గ్రామస్తులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని చెప్పున్నారని వారన్నారు. ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తహసీల్దారు హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మొగులయ్య. అశోక్, దుర్గాప్రసాద్. అనిల్, రాములు. నర్సింలు. నారాయణ. బీరప్ప, దావీద్, ఆంజనేయులు. శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



సేయింట్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని మగ్దుంపూర్ సేయింట్ జోసెఫ్ పాఠశాలలో శనివారం పదో వార్షికోత్సవ వేడుకలను పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలు పాఠశాల కంస్పాండెంట్ పాదర్ సాజీ వర్గీస్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా పాదర్ దన్ రాజ్, వినీత్ కుమార్, సిస్టర్ రీతా మేరీ, జాబిన్ జాన్‌లు హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులతో నృత్యాలు, డీజే పాటలతో డ్యాన్స్ చేశారు. ఈ సందర్భంగా పాదర్ దన్ రాజ్ మాట్లాడుతూ ఇంతటి చక్కటి వాతావరణంలో సేయింట్ జోసెఫ్ ఇంగ్లిష్ స్కూల్ నిర్వహించడం సంతోషకరమని, పండగ వాతావరణంలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలను నిర్వహించడం సంతోషకరమన్నారు. పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల తరుపున పాఠశాల యాజమాన్యాన్ని అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వినీత్ కుమార్, పాదర్ సమీర్, పవన్, రిచర్డ్ రోస్, వీరబాబు, విన్సెంట్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్

ఆదివారం | 02 మార్చి 2025 | www.navatelangana.com

నేడు పిల్లుట్లలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని పిల్లుట్ల గ్రామంలో హైదరాబాద్ బిగ్ టీవీ, కేకే హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి నగేష్ తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కేకే హాస్పిటల్ సిబ్బందితో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గ్రామస్తులకు అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఉచితంగా వైద్యం, మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. అనారోగ్యం బారిన పడిన వారు పట్టణాలకు వెళ్లకుండా ఉండేందుకు హాస్పిటల్ సిబ్బందే ఇక్కడికి వచ్చి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారన్నారు. వైద్య శిబిరాన్ని పిల్లుట్ల గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అందుకు గ్రామస్తులు, యువజన సంఘాలు, నాయకులు, అధికారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

KK HOSPITAL

బర్డ్‌ఫ్లూ లక్షణాలు ఎక్కడా లేవు



నవతెలంగాణ-కౌడిపల్లి

కౌడిపల్లి మండలంలో ఎక్కడ కూడా బర్డ్‌ఫ్లూ లక్షణాలు లేవని మండల పశువైద్యాధికారిని డాక్టర్ పర్విన్ పాతిమా అన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ చెన్నయ్య, సిబ్బందితో కలిసి శనివారం ఉదయం కంచన్ పల్లి గ్రామంలోని పౌల్ట్రీ షెడ్స్ అన్ని కూడా తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఎక్కడ కూడా పామ్‌లలో కోళ్లు లేవన్నారు. బుజరంపేట్ కు చెందిన ఒక రైతు కేతవత్ శ్రీను గతంలో స్నేహా చికెన్ కంపెనీ వారి కోడి పిల్లలు పంపిణీ చేశారు. కాగా బర్డ్‌ఫ్లూ కారణంగా ఆ కంపెనీ వారు కోడి పిల్లలు ఇవ్వక పోగా కేతవత్ శ్రీను శ్రీ రామ కంపెనీతో మాట్లాడుకొని తన స్వంత ఆలోచనతో కోళ్లు పెంచారన్నారు. అవి ఒకేసారి కాకుండా గత వారం రోజులుగా కొన్ని కొన్ని మృతి చెందాయన్నారు. అవి అనారోగ్యంతో మృతి చెందాయా, లేక మందుల వాడకం, ఇతర సమస్యల తో మృతి చెందాయా అన్న విషయం తెలియాల్సి ఉందన్నారు. అంతే తప్ప అవి బర్డ్‌ఫ్లూ వలకల మృతి చెందాయని నిర్ధారణ చేయలేమన్నారు. తాము తనిఖీలు చేసిన షెడ్లలో ఎక్కడ కూడా ఎక్కువ శాతం కోళ్లు మృతి చెందిన విషయం లేదన్నారు. కావున ప్రజలు ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు.

ఎంపీ నిధులతో పిలుట్లలో సీసీ రోడ్డు పనులు

నవతెలంగాణ-శివ్వంపేట



మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కృషితో మంజూరైన ఎంపీ నిధులతో మండలంలోని పిల్లుట్ల గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శనివారం బీజేపీ నాయకులు ప్రారంభించారు. గ్రామంలోని మీది వాడ బీసీ కాలనీలో కమ్మరి అశోక్ ఇంటి నుంచి రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి మాజీ సర్పంచ్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి, మండల పార్టీ ప్రధానకార్యదర్శి గుల్లయ్యగారి సుదర్శన్, గ్రామకమిటీ అధ్యక్షులు బొంది శ్రీనివాస్ గౌడ్, ఎన్‌ఎచ్‌ఆర్సీ జిల్లా ఉపాధ్యక్షులు బబ్బురి వెంకటేష్ యాదవ్,మాజీ మెంబర్లు గుల్లయ్యగారి కిష్టయ్య, బోను పుల్లయ్య, పిల్లి రవిలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పెద్దపులి రవి, శ్రీనివాస్ గౌడ్‌లు మాట్లాడుతూ గతంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభానికి వచ్చిన ఎంపీ రఘునందన్ రావుతో గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని విన్నవించామని తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన ఎంపీ గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి, ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ హల్ మిగులు పనులకు, సీసీ రోడ్డు పనులకు నిధులు కేటాయించారని గుర్తు చేశారు. గ్రామానికి నిధులు మంజూరు చేసిన ఎంపీ రఘునందన్ రావుకు పిల్లుట్ల గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి హన్మంత్, కొత్తపల్లి నాగరాజు, తలారి అశోక్, బోను నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల శివరాత్రి మహా జాతర ఆదాయం రూ. 61.5 లక్షలు



- హుండీ ఆదాయం రూ. 24.56 లక్షలు

నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల జాతర ఆదాయం రూ. 61,50,237 వచ్చినట్లు ఏడుపాయల దేవస్థానం ఈవో చంద్రశేఖర్ వెల్లడించారు. ఆదివారం ఏడుపాయల్లోని గోకుల్ షెడ్‌లో హుండీ లెక్కింపు జరిగింది. 16 రోజుల హుండీ ఆదాయం రూ.24,56, 277, ఒడిబియ్యం ద్వారా రూ.53,950 లు, కేశఖండనం ద్వారా రూ.68,150లు, వంద రూపాయల ప్రత్యేక దర్శనం ద్వారా రూ.6,02,800 లు, 20 రూపాయల ప్రత్యేక దర్శనం ద్వారా రూ.2,98,000లు, లడ్డు ప్రసాదం ద్వారా రూ.18,74,580లు, పులిహోర ప్రసాదం ద్వారా రూ.7,96,480 లు మొత్తం కలిసి రూ.61,50,237 లు వచ్చిందని తెలిపారు. గతేడాది కంటే ఆదాయం పెరిగినట్లు తెలిపారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ హుండీ లెక్కింపులో ఈవో చంద్రశేఖర్‌తోపాటు దేవస్థానం సిబ్బంది, రాజరాజేశ్వరి సేవా సమితి సిరిసిల్ల బృందం తదితరులు పాల్గొన్నారు. పోలీస్ అధికారులు బందోబస్తు నిర్వహించారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

- చివరి తేది మార్చి 10

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ పర్వన తెలిపారు. ఆరవ తరగతిలో 100 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఏడు నుంచి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను సైతం భర్తీ చేయడం జరుగుతుందన్నారు. అయితే పాఠశాలలో చేరేందుకు గతంలో ఫిబ్రవరి 28వ తేదీ చివరి తేదీ ఉండగా, ప్రస్తుతం ఆ తేదీని మార్చి పదవ తేదీ వరకు పొడిగించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని విద్యార్థులకు ఆమె సూచించారు.

శ్రీకృష్ణ అష్టాంగ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-తూప్రాన్

శ్రీకృష్ణ అష్టాంగ యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని యోగా నిపుణులు శ్రీకోటి కళింగరాజు తెలిపారు. అందరికీ ఆరోగ్యం, ఆనందం, మానసిక ప్రశాంతత అందించాలనే ఉద్దేశ్యంతో మార్చి 2వ తేదిన సాయంత్రం 6 గంటలకు శివ శివాని పంక్షన్ హల్‌లో యోగ పరిచయ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. 11 రోజుల పాటు నిర్వహించే యోగ శిబిరంలో ప్రతి ఒక్కరు పాల్గొని సంపూర్ణ ఆరోగ్యం ఆయుష్షు పొందాలని కోరారు. ఎన్ని రకాలుగా మందులు వాడినా తగ్గని దీర్ఘ కాలిక అనారోగ్య సమస్యలకు గురవుతున్న వారు ఈ యోగ సాధనలో పాల్గొనాలన్నారు. అన్ని రకాల విటమిన్లు, ప్రోటీన్లు, మినరల్స్‌తో కూడిన పోషక అమృత ఆహారం ప్రతి రోజు అందించబడుతుందన్నారు. మాంసాహారం తినేవారు, టీ, కాఫీ, మద్యం సేవించే వారు కూడా ఈ శిక్షణలో పాల్గొనవచ్చునని తెలిపారు. పూర్తి వివరాలకు జీ. రవినాథ్‌ను సంప్రదించాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డోల్లకు పదవులు దక్కేనా....?

- అయోమయంలో కాంగ్రెస్ పార్టీ క్యాడర్.
- ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత.
- నామినేటెడ్ పదువులు పాత క్యాడర్ కా.. కొత్తోల్లకా..?

నవతెలంగాణ-శివ్వంపేట:

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అధికారం కట్టబెడతారని ఊహిస్తే, అంచనాలను తలకిందులు చేస్తూ ఉద్యమపార్టీ బీఆర్ఎస్ అధికారం చేపట్టింది. రెండోసారి కూడ తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. గడిచిన పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీని కాదని మార్పు కోరుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి పగలు రేయి కష్టపడిన కార్యకర్తలు తమ శ్రమ పలించిందని సంబురపడ్డారు. ఇదంతా బాగానే ఉన్నగాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 13 నెలలు కావస్తున్నా పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు, నాయకులకు నామినేటెడ్ పదవులు, పార్టీ సంస్థాగత పదవులు దక్కుతాయో లేదోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నాయకులను ఊరిస్తున్న నామినేటెడ్ పదవులు

పదేళ్ల అధికారం లేకున్నాగాని ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుతూ పార్టీ కార్యక్రమాలను చేపట్టి గత అధికార పార్టీ ఆగడాలను అదిగమించి కాంగ్రెస్ పార్టీని పూర్వ వైభవం వైపు నడిపించి అధికారంలోకి తెస్తే, 13 నెలలు గడిచినగాని నామినేటెడ్ పదవులు కేటాయించకపోవడంతో కష్టపడి పనిచేసిన నాయకులలో టెన్షన్ మొదలైంది.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మనం అధికారంలోకి రావడం ఖాయమని, కష్టపడి పనిచేయండని ప్రతి ఎన్నికల సమావేశంలో అప్పటి పీసీసీ చీఫ్‌గా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా, ఇప్పటి వరకు కూడ పదవులు కేటాయించక పోవడం దారుణమని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో నామినేటెడ్ పదవులు

ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏడుపాయల దేవస్థానం చైర్మన్, కేతకి సంఘమేశ్వర స్వామి, బొంతపల్లి వీరభద్ర స్వామి, చాకరిమెట్ల దేవస్థానం, తునికి నల్లపోచమ్మ ఆలయం, నాచారం గుట్ట, వర్గల్ దేవస్థానం చైర్మన్‌లు, రైతుసమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు, డైరెక్టర్‌లు, మార్కెట్ కమిటీలు, ఆత్మకమిటీ చైర్మన్‌లు, గజ్వేల్ డెవలప్ మెంట్ అథారిటీ (గడా), సిద్దిపేట డెవలప్ మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్ లు,ఇతరత్ర డైరెక్టర్లుగా నామినేటెడ్ పదవులు ఉన్నపటికీ కూడ పదవుల పంపకం చేపట్టకపోవడంతో కార్యకర్తలు, నాయకులలో అయోమయం ఏర్పడింది.

కష్టపడ్డోల్లకు పదవులు దక్కేనా..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గత పదేండ్లు అధికారం అనుభవించిన గులాబీ పార్టీ బీఆర్ఎస్ నుంచి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. పార్టీ అధికారం ఉన్నా లేకున్నా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులకు కొత్తగా పార్టీలో చేరిన నాయకులతో నామినేటెడ్ పదవుల పందెరంలో కొత్త చిక్కులొచ్చినట్టయింది. పదేండ్లు అధికారంలో ఉండి మమ్మల్ని ఇబ్బందులు పెట్టింది వాళ్లే.. ఇప్పుడొచ్చి పదవులు కావాలంటున్నది వాళ్లేనని సీనియర్ నాయకులు మదనపడుతున్నారు. ఇప్పటికైనా అధిష్టానం లోతుగా విశ్లేశించి పార్టీలో ఏండ్ల నుండి కష్టపడ్డ నాయకులు, పార్టీ కోసం పాటుపడే నాయకులకే నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరుతున్నారు.

పాఠశాలల్లో స్వయంపాలన దినోత్సవం

నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని చిన్నగొట్టిముక్కుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. డీఈఓగా వరలక్ష్మి, ఎంఈఓగా భరత్, ఎచ్ఎంగా దేవుల నాయక్, మరికొంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఎంఈఓ, పాఠశాల ఎచ్ఎం బుచ్చ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల స్వయం పాలన దినోత్సవ వేడుకలను పాఠశాల ఉపాధ్యాయ బృందం పర్యవేక్షణ చేశారు. స్వయం పాలనలో ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తున్న విద్యార్థుల బోధన సరళిని పర్యవేక్షణతో పాటు క్రమశిక్షణ పద్ధతులను పరిశీలించారు. పాఠశాలలో ఘనంగా స్వయం పాలన దినోత్సవం నిర్వహించుకోవడం పట్ల విద్యార్థులు ఆనందంలో మునిగిపోయారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రూపు ఫోటోలు దిగి, డీజే పాటలకు డాన్స్ చేస్తూ సందడి చేశారు. తమ పిల్లలు ఒకరోజు ఉపాధ్యాయులుగా పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించడంతో విద్యార్థుల తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. స్వయంపాలన దినోత్సవ వేడుకలతో చిన్నగొట్టిముక్కుల ఉన్నత పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణంలా మారిపోయింది. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఇందుమతి సుబ్బారెడ్డి, రాజేందర్ రెడ్డి,నారాయణ గౌడ్, ఈశ్వరమ్మ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని శేరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చదువులు చెప్పారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఒకరోజు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల వలె పిల్లలకు పాఠాలు బోధిస్తూ ఉత్సాహం కనబరిచారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు తమ అనుభవాలను తెలుపుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఆదర్శమని, విద్యార్థులకు పాఠాలు నేర్పించడం వెనక ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని తెలిసి వచ్చిందన్నారు. తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించగా ఉపాధ్యాయులుగా శ్రావణి, అనూష, కళ్యాణి, ఆంజనేయులు, జస్వంత్, ఉదయ్, కీర్తన, వెంకటలక్ష్మి ఉపాధ్యాయులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తాళ్ల స్వప్న, అనురాధ పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.





పాఠశాలల్లో ఘనంగా సైన్స్ దినోత్సవం







నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం సైన్స్ దినోత్సవాన్ని ప్రిన్సిపల్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి హాజరయ్యారు. పాఠశాలలో నిర్వహించిన సైన్స్ దినోత్సవంలో విద్యార్థినీ విద్యార్థులు సుమారు 250 ప్రాజెక్టులను తయారుచేసి, సైన్స్ నమూనాలను అద్భుతంగా ప్రదర్శించారు. గత వారం రోజులుగా పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ రంగంలో క్విజ్ ,సైన్స్ డ్రాయింగ్, సైన్స్ ఎక్స్పరిమెంట్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, కొంపల్లి ఏజీఎం రమణ రావు, ఆర్ఐ చక్రి, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ రవిలు అభినందించి బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణారావు, డీన్ అశోక్, సి ఇంచార్జ్ రాజేష్, ఉపాధ్యాయులు ప్రసాద్, శ్రీధర్, శేఖర్, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

మనోహరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సుమారుగా 65 వివిధ రకాల నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఇతర పాఠశాల విద్యార్థులు వచ్చి విద్యార్థులు చేసిన కృత్యాలను చూసి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రిహేనా సుల్తానా సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చక్కగా చేసిన కృత్యాలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు శ్రీదేవి, సుశనిత, మల్లేశం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్

మండల పరిధిలోని జక్కపల్లి గ్రామంలో ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి మోడల్ స్కూల్ విద్యార్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల జిల్లా పరిషత్ పాఠశాలలలో చదివే విద్యార్థులు హాజరై వివిధ సైన్స్ పరికరాలను తయారుచేసి వాటి ఉపయోగాలను వివరిస్తూ ప్రదర్శించారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు ఎంఈఓ తార సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫర్వాణ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శనివారం పాఠశాలలో పదవ తరగతి చదివి వెళుతున్న విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు.

అమరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ









నవతెలంగాణ-నిజాంపేట

రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 20 మందితో ప్రారంభమై 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం జరిపిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులకు దక్కిందన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని సాధించిన ఘతన కూడా ఎంఆర్‌పీఎస్‌కే దక్కుతుందన్నారు. ఉద్యమ ఫలితంగా ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ కార్డుకు దారి తీసిందన్నారు. ఒంటరి మహిళల పెన్షన్, వికలాంగుల పెన్షన్‌ల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు దక్కిందన్నారు. ఉద్యమంలో అమరులైన వీరుల ఆత్మకు శాంతి చేకూరాలని జోహార్‌లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొమ్మాట సుధాకర్, నందిగామ రాజగోపాలు, మాజీ ఉపసర్పంచ్ కోమ్మట బాబు, మండల అధ్యక్షులు కొమ్మాట అమర్, గరుగుల శంకర్, సిద్ధరాములు ,గరుగుల యేసు, గరుగుల భూమయ్య, గరుగుల స్వామి, గవ్వల నాగరాజ్ ,గవ్వల నరేష్, జెర్రిపోతుల అశోక్ ,లద్ద సిద్ధ రాములు, స్వామి, తదితరులు పాల్గొన్నారు .

నవతెలంగాణ- వెల్దుర్తి

ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు మాసాయిపేట మండల కేంద్రంలో శనివారం నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి బుక్క వినోద్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొగిలి గుండ్ల ప్రభాకర్ మాదిగల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మాసాయిపేట యాదగిరి మాదిగ పాల్గొని మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లుగా కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులు ప్రభుత్వాల కుట్రలను ఎదుర్కొంటూ అధికార ప్రభుత్వాలు అవలంబిస్తున్న మాదిగ వ్యతిరేక చర్యలను ఎండగడుతుందన్నారు. ఈ పోరాటంలో ఎందరో మాదిగ ఉద్యమకారులు అమరులయ్యారన్నారు. ఆ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు దాతర్ పల్లి బిక్షపతి మాదిగ కార్యదర్శి భాస్కర్ మాదిగ అకింపేట భాను మాదిగ శరత్ మాదిగ మాసాయిపేట గ్రామ అధ్యక్షు బొడ్డు నరేష్ మాదిగ శ్రావణ్ మాదిగ చింటు మాదిగ తో పాటు మరి కొంత మంది ఉన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ ఉద్యమంలో అమరుల త్యాగ ఫలితమేనని ఎమ్మార్పీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఏ బాల్ రాజ్ మాదిగ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారుల చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. అమరులను స్మరించుకుంటూ వారి త్యాగాలను కొనియాడారు. వారి త్యాగం మాదిగ జాతి గుండెల్లో చిరస్థాయిలో నిలిచిపోతుందన్నారు. వారి పోరాట స్పూర్తితో ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. అమరుల త్యాగ పోరాట ఫలితమే వర్గీకరణ జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిశెట్టి రవి మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్పుల పరమేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు కందరం రాజు మాదిగ, హావేళి ఘణపూర్ మండలం కన్వీనర్ సంజీవ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం, మాదిగ అమరవీరుల పోరాట త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకుడు రాజు మాదిగ అన్నారు. శనివారం మండల పరిధిలోని సర్దన గ్రామంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని అమరుల చిత్ర పటానికి పూలమాలలు వేసి అమరవీరులను తలుచుకుంటూ నినాదాలు చేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు సతీష్, డప్పు నర్సింలు, డప్పు శ్రీనివాస్, పోల్కంపేట్ యేహన్, డప్పు రాజు, కందారం శివకుమార్, పోల్కంపేట గణేష్, కందారం ప్రకాష్, కందారం వంశీ వర్ధన్ బొయ్య పోత్ లక్ష్మణ్, శివ్వయల పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
4
ఆదివారం | 02 మార్చి 2025 | www.navatelangana.com

అలయన్స్ విజయోత్సవం



నవతెలంగాణ-సిద్ధిపేట

అలయన్స్ సిద్ధిపేట జిల్లా గవర్నర్ చకిలం బాలచంద్రం ఆధ్వర్యంలో జిల్లా 10వ కన్వెన్షన్ స్థానిక రైస్ మిల్ అసోసియేషన్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇంటర్నేషనల్ సెకండ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ బాలగంగాధర్ శాస్త్రి ముఖ్యఅతిథిగా, ఇంటర్నేషనల్ డైరెక్టర్ స్పెషల్ గెస్ట్‌గా బొజ్జ మదుసూదన్, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మెన్స్ మంత్రి లింగమూర్తి, బెజుగామ అత్మారాములు, సౌథ్ మల్టిపుల్ వైస్ చైర్మెన్ మోర అంజయ్య అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథి శాస్త్రి మాట్లాడుతూ.. గవర్నర్ చేసిన సేవలను అభినందించారు. చెన్నై ఇంటర్నేషనల్ కన్వెన్షన్లో జరిగే కార్యక్రమంలో అందరూ హాజరుకావాలని కోరారు. అలాగే జిల్లాలోని 18 క్లబ్ వారు బ్యానరు ప్రజెంటేషన్ చేశారు. అభయ జ్యోతి పాఠశాల విద్యార్థులకు బియ్యం, కిరాణా సామాన్లు పంపిణీ చేశారు. ఎక్కువ సేవా కార్యక్రమము చేసిన వారికి, మంచిగా బ్యానర్ ప్రజెంటేషన్ చేసిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపిన హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లింలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులంతా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో నిష్టగా అల్లాను ఆరాధిస్తూ, ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని అన్నారు. సేవా దృక్పథానికి, సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఎంత సంతోషంగా ఉంటుంది అని అన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

స్టాక్ బోర్డులు ఎందుకు ఉన్నట్టు..



నవతెలంగాణ-సిద్ధిపేట

పట్టణంలోని సబ్ రిజిస్టర్ అర్బన్, రూరల్ కార్యాలయాల వద్ద స్టాంప్స్ స్టాక్ పొజిషన్ వివరాలు ప్రజలకు తెలవాలని ఉద్దేశంతో స్టాక్ బోర్డులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కానీ వాటిపై స్టాక్ సంబంధించిన వివరాలు లేవు. ఈ బోర్డులు ఎందుకు ఉన్నట్టు అని ప్రజలు, సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చే ఆస్తులు భూములు క్రయవిక్రయదారులు అనుకుంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి బోర్డులపై వివరాలు రాయించాలని, లేదా బోర్డులను తొలగించాలని కోరుతున్నారు.

మంగోల్ పాఠశాలలో స్వయం పరిపాలన



నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లి మండలం మంగోల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డీఈవోగా లగిశెట్టి అనన్య, ఎంఈఓ గా సోబియా, ప్రధానోపాధ్యాయులుగా స్వామి చరణ్ ,పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం మధురవాణి మాట్లాడుతూ.. నాయకత్వ విలువలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు సత్య కృష్ణ, లావణ్య ,రాంప్రసాద్, తిరుమలరెడ్డి పర్యవేక్షించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

హరీశ్‌రావుపై అక్రమ కేసులు తగవు


- రాష్ట్ర రైతుబంధు సమితి కౌన్సిల్ మాజీ సభ్యులు దేవి రవీందర్



నవతెలంగాణ-గజ్వేల్/ గజ్వేల్‌రూరల్

ప్రజల పక్షాన పోరాడుతున్న తెలంగాణ ఉద్యమ కారుడు మాజీ మంత్రి హరీశ్‌రావుపై అక్రమ కేసులు బనాయించడం తగదని రాష్ట్ర రైతుబంధు సమితి మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ అన్నారు. శనివారం గజ్వేల్‌లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. బ్రోకర్ రాజకీయాలకు పెరు గడించిన కాంగ్రెస్ నేతగా చెప్పుకొంటున్న చక్రధర్ గౌడ్‌తో అక్రమ కేసులు పెట్టిందన్నారు. ప్రజల పక్షాన అహర్నిశలు పోరాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు మీద కక్ష పూరిత రాజకీయాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర రాజకీయాలకు తెర లేపుతున్నారని అన్నారు. బ్రోకర్ కేసులతో జైలుకు వెళ్లి క్యారెక్టర్ లేని చక్రధర్ గౌడ్ కేసు పెట్టగానే పోలీసులు ఎఫ్ ఐ ఆర్ బుక్ చేయడం దీనికి పరాకాష్ట అని వెలుబుచ్చారు. ఈ సమావేశంలో పాల రమేష్ గౌడ్, నిజామోద్దీన్ పాల్గొన్నారు.

కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి



నవతెలంగాణ-చేర్యాల

కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి పదో తరగతి పరీక్షల్లో వందకి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని చేర్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ దీపాంజలి విద్యార్థులకు సూచించారు. చేర్యాల పట్టణ కేంద్రం పెద్దమ్మ గడ్డలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం 30 మంది 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను ఆమె అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రచ్చ కిష్టయ్య, లయన్ మంచాల కొండయ్య, పూర్వ విద్యార్థి బురగోని తిరుపతి గౌడ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిషేధ వస్తువులను వాడితే కఠిన చర్యలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో నిషేధ వస్తువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ గోల్కొండ నరసయ్య శనివారం మున్సిపల్ పరిధిలోని పలు దుకాణాలను, వార్డులను పరిశీలన చేశారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించినమని ప్రజలకు వాటిని విక్రమించవద్దన్నారు. వాటి స్థానంలో జూటు బ్యాగులను వాడుకోవాలని ఆయన సూచించారు. వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు. మార్చి 31 లోపు ఇంటి బిల్లులు నల్ల బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన అన్నారు. పెండింగ్లో ఉన్న ఇంటి యజమానులు వెంటనే బిల్లులు చెల్లించాలని ఆయన చెప్పారు. వ్యాపారులు సైతం ట్రేడింగ్ లైసెన్స్ ను తీసుకోవాలని ఆయన కోరారు.

నేడు కొన్ని వార్డుల్లో నీటి సరఫరా బంద్

నవతెలంగాణ-సిద్ధిపేట

ఆదివారం పట్టణంలోని కొన్ని వార్డులలో మంచినీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పట్టణంకు లోయర్ మానేరు జలశయం ద్వారా త్రాగునీరు సరఫరా చేయు 600 యంయం డయా పైపులైన్ పెద్దకోడూర్ గ్రామం మెట్టు బండలు వద్ద ఎయిర్ వల్వ్‌ను ఎక్సటెన్షన్ చేయుట అత్యవసరంగా మరమ్మత్తు పనులు చేపట్టవలసి ఉందని, వార్డు నెం.18, 19, 20, 21లకు నీటి సరఫరా నిలిపివేసి, పనులు చేపట్టిన తరువాత, నీటిసరఫరా యధావిధిగా పునరుద్ధరించబడుతుందని తెలిపారు. ప్రజలు త్రాగు నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని సూచించారు.


విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

- ఏడీఈ గంగాధర్

నవతెలంగాణ-దుబ్బాక

వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ఉండేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, రైతులు, వినియోదారులకు విద్యుత్ సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తేవాలని, సత్వరమే ఆ సమస్యను పరిష్కరిస్తామని విద్యుత్తు ఏడీఈ సీహెచ్. గంగాధర్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.

విజయవంతంగా ముగిసిన ఏబీవీపీ క్రీడోత్సవ్ ఆటల పోటీలు



నవతెలంగాణ-సిద్దిపేట

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో భారత్ క్రీడోత్సవాల ముగింపు స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏబీవీపీ ప్రాంత సహ సంఘటన మంత్రి విష్ణువర్ధన్, సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డిలు పాల్గొని ఆటలపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ డిగ్రీ కళాశాల డైరెక్టర్ సూర్య ప్రకాష్, విభాగ్ సంఘటన మంత్రి లక్ష్మణ్, రెండు జిల్లాల సంఘటన మంత్రి లక్ష్మీపతి, సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య, నగర కార్యదర్శి పరుశురాం, రాకేష్, బసవరాజు, సాయి శంకర్, అభినవ్, భాను, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎక్కడి చెత్తక్కడే... జాడలేని ప్రత్యేకాధిరులు

- పంచాయతీ సిబ్బంది తీరుపై మహిళ అగ్రహం
- సిబ్బంది రేపు..మాపంటూ దాటవేస్తున్నారంటూ అసహనం
- స్వయంగా మురికి కాల్వ శుభ్రం చేసుకున్న మహిళ



నవతెలంగాణ-బెజ్జంకి

పంచాయతీ పాలకవర్గాల పదవీ కాలం ముగియడంతో గ్రామాల్లో పాలన కుంటుపడకుండా ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించి వారికి పరిపాలన బాధ్యతలు అప్పజెప్పింది. ప్రభుత్వాదేశానుసారం ప్రత్యేకాధికారులు సైతం అయా గ్రామాల్లో పరిపాలన బాధ్యతలు స్వీకరించారు. గ్రామాల్లో నెలకొన్న ప్రజల సమస్యలను పరిష్కారించేల చోరవ చెప్పాల్సిన ప్రత్యేకాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తో అయా గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే దర్శనిమిస్తున్నాయి. పేరుకే ప్రత్యేకాధికారులని.. వారు చేసిందేమి లేదని అయా గ్రామాల ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. అయా గ్రామాల్లో ప్రత్యేకా ధిరుల తీరు వల్ల మురికికాల్వల్లో చెత్త, మురికి నీరు ఎక్కడిక్కడే నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతూ.. దోమలు వ్యాప్తి చెందుతున్న ప్రత్యేకాధిరులు జాడలేరని అయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రత్యేకాధిరులను నియమించిదని, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శులన్నారు కదా, ఇక మే మెందుకు అనే విధంగా వ్యవహరించే తీరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, గ్రామాలను సందర్శించని ప్రత్యేకాధిరులపై, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్న పంచాయతీ సిబ్బందిపై జిల్లాధికారు లు చట్టపరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రేపు..మాపంటూ దాటవేస్తున్నారు..



గత రెండు నెలలుగా త్రాగునీరు సరఫరా పైపు లైన్ పగిలిపోయి తీవ్ర అవస్థలు పడుతున్నాను. త్రాగునీరు పైపులైను సరిచేసి తాగునీరు సరఫరా చేయాలని విజ్ఞప్తి చేసిన గుగ్గిల్ల గ్రామ పంచాయతీ సిబ్బంది రేపు..మా పంటూ దాట వేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మా గృహనికి తాగునీరు సరఫరయ్యే పైపు లైన్ సరిచేసుకోవడానికి తవ్వకం చేపట్టాను. ఇంటి ముందు మురికికాల్వలో చెత్త పెరుకుపోయి మురికి నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు విజృంభిస్తున్నా యి. పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడం వల్ల స్వయంగా మురికి కాల్వను శుభ్రం చేసుకున్నాను. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ సిబ్బంది, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలి.

-పతంగి సత్తవ్వ, స్థానికురాలు గుగ్గీల్ల.

త్వరలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

- సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

రైతుల సంక్షేమమే ధ్యేయంగా సొసైటీ ముందుకు సాగుతుందని, సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తామని సొసైటీ చైర్మెన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని సొసైటీ కార్యాలయంలో చైర్మెన్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల కేంద్రంలో పొద్దుతిరుగుడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళగానే అధికారులు సానుకూలంగా స్పందించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. తొగుట మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల రైతులు పొద్దుతిరుగుడు ధాన్యాన్ని ఇక్కడికి తీసుకువచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులెవరు ప్రయివేటు వ్యాపారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసే వరకు వేచి ఉండాలని కోరారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తే రైతుల పక్షాన సొసైటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మెన్ కుర్మ యాదగిరి, సొసైటీ సిబ్బంది తదితర లు పాల్గొన్నారు.

రంజాన్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

- సీఐ బి.సైదా, ట్రాఫిక్ సీఐ మురళి.
- గజ్వేల్ లోపీస్ కమిటీ సమావేశం



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

రంజాన్ మాసంను శాంతియుత వాతావరణంలో పండగను నిర్వహించుకోవాలని సీఐలు బి.సైదా, ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. శనివారం గజ్వేల్ పీఎస్ఆర్ గార్డెన్‌లో ముస్లిం మైనారిటీలకు పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి నుంచి రంజాన్ మాసం మొదలవుతుంది. రంజాన్ మాసంలో ఎక్కువమంది ఉపవాసం ఉంటారని, ఇంద్ర పార్క్, సంగాపూర్ రోడ్డు వద్ద ఫుడ్స్ అమ్మతారన్నారు. ఆ సమయంలో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్త వహించాలన్నారు. మున్సిపాలిటీ, ఎలక్ట్రిసిటీ గురించి ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఏఈ మారుతి ని కోరారు. ట్రాఫిక్ ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోడ్లపైనే హరీస్ పెట్టకుండా చూసుకోవాలని సూచనలు చేశారు. మున్సిపాలిటీ వారికి సహకరించి, తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి పెట్టలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య అందరికి వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్,వజీర్ ఖాన్, మతిన్, ముస్లిం సోదరులు, హిందూ సోదరులునక్క రాములు గౌడ్, గంగిశెట్టి రవీందర్, బాల కుమార్, రమేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

యూపీఎస్‌పై యుద్ధభేరిని విజయవంతం చెయ్యాలి

- టీఎస్సీపీఎస్ఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కురాకుల శ్రీనివాస్



నవతెలంగాణ-సిద్ధిపేటఅర్బన్

ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేయబోతున్న ఏకీకృత పెన్షన్ పథకం (యూపీఎస్) విధానంకు వ్యతిరేకంగా మార్చ్ 2న ధర్నా చౌక్ (హైదరాబాద్)లో జరిగే యూపీఎస్‌పై యుద్ధభేరిని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్సీపీఎస్ఈయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కురాకుల శ్రీనివాస్ అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ ప్రెస్ క్లబ్ వద్ద ఆయన మాట్లాడుతూ.. సీపీఎస్ వద్దంటూ రాష్ట్ర వ్యాప్తంగా దశాబ్ద కాలంగా పోరాటం జరుగుతున్నదన్నారు. కొత్తగా యూపీఎస్ పేరుతో ఉద్యోగుల భవిష్యత్తును కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు తాకట్టు పెడుతుందని, దీనివల్ల ఉద్యోగుల జీవితాలు మరింత దుర్భరం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. యూపీఎస్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలనీ, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని సీపీఎస్ నుంచి యూపీఎస్‌కు వెళ్లే విధానాన్ని అదే శాఖ తయారు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రభుత్వాలను వాటి హక్కులను కాలరాయడమే అవుతుందనీ, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. యుద్ధభేరికి రాష్ట్రంలోని రెండు లక్షల యాభై వేల సి పి ఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా బాధ్యులు మాడుగుల శ్రీనివాస్, శ్రీనివాస్,నర్మదా , రాజేశం, ఇస్మాయిల్, జోహన్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం జీవన విధానం కావాలి



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల గజ్వేల్ తెలుగు విభాగము నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో పుస్తక సమీక్ష రచన కార్యశాల నిర్వహించబడింది. కార్యక్రమంలో భాగంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గణపతి రావు సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నమోదు బాలా చారి సంచార గ్రంథాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో గణపతి రావు మాట్లాడుతూ.. పుస్తకాలు చదివేవారు లేక గ్రంధాలయాలు వెల వెల పోతున్నాయని చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలా చారి మాట్లాడుతూ.. పుస్తకాల వలన విద్యార్థుల మనోనేత్రం తెరుచుకుంటుందని సూచించారు. అనంతరం తదితరులు మాట్లాడినారు. అనంతరం కార్యాశాలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా నేషనల్ బుక్ ట్రస్ట్ వారి సంచార గ్రంథాలయాన్ని విద్యార్థులు సందర్శించి పుస్తకాలు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ డి వెంకటేష్ అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం భవాని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజ్గిరి తెలుగు సహాయ చార్యులు శైలజ, కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

- గజ్వేల్ కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పై చర్యలు తీసుకోవాలని పీసీసీ అధికార ప్రతినిధి నాయిని యాదగిరి, గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి గోపాల్ రావు, పట్టణ అధ్యక్షులు రాజు అన్నారు. శనివారం కోలాభిరాం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 2014, 2018, 2023 ఎన్నికల్లో ఇతర పార్టీలకు అమ్ముడుపోయినట్లు తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని వాటిని పార్టీ అధిష్టానానికి అందజేస్తామన్నారు. బీఆర్ఎస్, బీజేపీకి కోవర్టుగా నర్సారెడ్డి పనిచేస్తున్నారని వారు విమర్శించారు. పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావుపై నర్సారెడ్డి విమర్శలు చేసినట్లు గుర్తు చేశారు. ఇతర పార్టీలతో నర్సారెడ్డి కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీకి డిపాజిటివ్ రాకుండా చేసిన వ్యక్తి అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు గతంలో వారిపై నర్సారెడ్డి ఎన్నో విమర్శలు చేశారని వారితోనే ఇప్పుడు జల్సాలు చేస్తున్నవని వారు ఆరోపించారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని అవమాన పరుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం తామంతా ఆస్తులు అమ్ముకొని కష్టపడుతున్నామని అలాంటి వారిని వదులుకొని డబ్బులు తీసుకొని నామినేట్ పదవులు ఇచ్చారని వారు విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, బాబా, మామిడి కృష్ణ, విజయ్ కుమార్, కప్పు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు నివాళులు

నవతెలంగాణ-మద్దూరు

ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధన ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సుందరగిరి భాస్కర్, ఆధ్వర్యంలో దూల్మిట్ట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి నాగులపల్లి సంపత్, కనక స్వామి, కిష్టయ్య, చందర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్: షెడ్యూల్డ్ కూలల ఏబీసీడీ వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు మండల కేంద్రమైన మర్కుక్‌లో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్య ంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మొండి రమేష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మని మహేష్ మాదిగ, గౌరవ సలహాదారులు కర్రోళ్ల నర్సింలు, మండల ఉపాధ్య క్షులు మరిగళ్ళ ప్రసాద్ మాదిగ, నాయకులు బలింపురం యాదగిరి, శ్రీకాంత్, అశోక్, యువకులు, తదితరులున్నారు.

నవతెలంగాణ-తొగుట : వర్గీకరణ పోరాటంలో పోరాడి నేలకొరిగిన రోజు నివాళులర్పించామని ఎమ్మార్పీఎస్ తొగుట మండల ఉపాధ్యక్షుడు ముత్యంపేట దేవిద్రాజు అన్నారు. శనివారం మండలంలోని లింగా పూర్ గ్రామం అంబేద్కర్ విగ్రహం వద్ద వర్గీకరణ పోరాటంలో పోరాడి నేల కొరిగిన రోజు గుర్తు చేస్తూ వారి చిత్ర పటాలకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మాదిగ అమరవీరుల త్యాగం ఫలిం చిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వర్గీకరణ పోరాటంలో పోరాడి ఎంతో మంది మాదిగలు నేలకొరిగారని అన్నారు. వారి పోరాట ఫలితమే నేడు ప్రభుత్వాలు వర్గీకరణ చేయడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకారం పరుశురాములు మాదిగ, ఆకారం నాగరాజు, ఆకారం కృష్ణ, ఆకారం రమేష్, సాయిలు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-నంగునూరు : అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించు కొని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నంగునూరులో మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. మాదిగ అమరవీరులను స్మరించుకుంటూ ఎంఎస్పీ మండల శాఖ అధ్యక్షుడు దేవులపల్లి బాలరాజు మా దిగ మాట్లాడుతూ. మాదిగ అమరవీరుల త్యాగాలు మరువ లేనివి అన్నారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పెర్మని యాదయ్య, దేవులపల్లి హరిబాబు, పాల్గొన్నారు

నవతెలంగాణ-గజ్వేల్: మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని నియోజకవర్గ ఇన్చార్జ్ ఉబ్బని ఆంజనేయులు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నినాదాలు చేస్తూ మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేస్తూ ఘన నివాళి అర్పించారు. ఎమ్మెర్పీ రాష్ట్ర నాయకులు మైస రాములు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు మాదిగలు పాల్గొని మాట్లాడుతూ..మాదిగ అమరవీరుల త్యాగాల గుర్తుగా ఒక స్థూపాన్ని, మ్యూజియం నిర్మించాలన్నారు. మాదిగ అమరవీరుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మని మహేష్ మాదిగ, ఎమ్మార్పిస్ నాయకులు బుడిగె మహేష్ మాదిగ, జగదేపూర్ మండల అధ్యక్షులు రాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-బెజ్జంకి: మండల పరిధిలోని గూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణోద్యమంలో అమరులైన మాదిగలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలోని సబ్బండ వర్గాల నాయకులు హజరై నివాళులర్పించడం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది.

నవతెలంగాణ-సిద్ధిపేట : ఎస్సీ రిజర్వేషన్ సాధనకై 30 ఏండ్ల సుదీర్ఘ ఉద్యమ పోరాటంలో అనేకమంది అసువులు బాసారని, అమరులకు నివాళులు అర్పించినట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్ అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి ఎస్సీ వర్గీకరణను చేయాలని, దాని ద్వారానే వెనుకబడిన కులాల అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగాల జిల్లా అధ్యక్షుడు పస్తం గంగారం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సిద్దిని రాజ మల్లయ్య మాదిగ, రాష్ట్ర సహాయ కార్యదర్శి బొంబాయి వెంకన్న మాదిగ, జిల్లా అధ్యక్షుడు లింగాల కృష్ణ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్ : 30 యేండ్ల ఎస్సీ వర్గీకరణ దండోరా ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఘన నివాళి అర్పించడం జరిగిందని ఎమ్మార్పీఎస్ రాయపోల్ మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి అన్నారు. శనివారం మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను మనజాతి ఎప్పటికీ మర్చిపోదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, మాజీ సర్పంచ్ రామొళ్ళ స్వామి, మండల ప్రచార కార్యదర్శి లక్ష్మన్, గ్రామ అధ్యక్షులు తుడుం స్వామి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జగదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో






మాదిగ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు శనివారం నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు మాసపాక యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు మాట్లాడుతూ రేపటి భవిష్యత్ కోసం జరిగిన పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు నివాళ్ళు అర్పించడం జరిగింది అన్నారు. ఈ ముప్పై ఏండ్ల ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమం న్యాయబద్దగా న్యాయమైన డిమాండ్ కాబట్టి సమాజంలో వున్నా అన్ని వర్గాల మద్దతుతో ఈ వర్గీకరణ సాధించాం అన్నారు. అందుకే న్యాయబంద్ధమైన పోరాటంలో మరణించిన అమరవీరులకు ప్రభుత్వం అన్ని







విధాలుగా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ బ్యాంకును వినియోగిద్దాం

-ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడదాం
-కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

ప్రజలకు, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని, ఇకనుంచి ఫంక్షన్లకు, పండగలకు స్టీలు గ్లాసులు, ప్లేట్లను వినియోగించాలని మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టీల్ బ్యాంకును మెప్మా సీవో రేణుకతో కలిసి ఆయన సందర్శించారు. వారు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించేలా చర్యలు చేపడతామన్నారు. త్వరలోనే మహిళా సంఘాలతో కలిసి మున్సిపల్ పరిధిలో మరికొన్ని చోట్ల స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు పర్యావరణానికి మేలు చేకూర్చే స్టీల్ బ్యాంకును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ప్రజలను కోరారు. ఆయన వెంట వర్క్ ఇన్ స్పెక్టర్ బుస్స ప్రవీణ్, ఇన్చార్జి శానిటరీ ఇన్ స్పెక్టర్ దిలీప్, మెప్మా ఆర్పీలు సునీత, శ్యామల పలువురున్నారు.

మోటార్ సైకిల్ వాహనదారులకు హెల్మెట్ రక్షణ

-తొగుట ఎస్ఐ రవికాంత్ రావు



నవతెలంగాణ-తొగుట

మోటార్ సైకిల్ వాహనదారులకు హెల్మెట్ రక్షణగా ఉంటుందని తొగుట ఎస్ఐ రవికాంత్ రావు తెలిపారు. శనివారం మండలంలోని తుక్కాపూర్ గ్రామాన్ని ఎస్ఐ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అన్నారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని అన్నారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్ర మాలు నిర్వహించిన, ఎవరన్నా అనుమానాస్ప దంగా కనిపించిన వెంటనే డయల్ 100కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా మెడికల్ షాప్‌లు నిర్వహిస్తే చర్యలు

-జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ్ సుష్మి

నవతెలంగాణ-రాయపోల్

సరైన విద్యార్హతలు లేకుండా క్లినిక్ నిర్వహించిన, అనుమతులు లేకుండా మెడికల్ షాప్‌లు నిర్వహిస్తే చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని డ్రగ్ ఇన్స్పెక్టర్ వినయ్ సుష్మి అన్నారు. రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో మారుతి క్లినిక్, మెడికల్ షాప్ పై దాడులు నిర్వహించారు. సరైన విద్యార్హతలు లేకుండా క్లినిక్ నిర్వహిస్తున్న రామాంజనేయులుపై చట్టరీత్య చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే అనుమతులేని మెడికల్ షాప్‌ను సీజ్ చేసి రూ.30 వేల విలువ గల 14 రకాల మందులను స్వాధీనం చేసుకున్నామన్నారు.

వల్లంపట్ల పేరు నిలబెడుతున్న క్రీడాకారులకు సన్మానం



నవతెలంగాణ-మద్దూరు

క్రికెట్ క్రీడల్లో వల్లంపట్ల పేరు నిలబెడుతున్న క్రీడాకారులను దంత వైద్యులు బోయిని దయానంద్, క్రీడాకారులను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనగామ జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్రంలో జరిగిన ఓపెన్ సర్కిల్ క్రికెట్ క్రీడల్లో వల్లంపట్ల క్రికెట్ క్రీడాకారులు ప్రథమ స్థానంలో గెలుపొంది కప్పు సాధించినట్లు తెలిపారు. ఇలాగే జిల్లా, వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా, వల్లంపట్ల, పేరును క్రికెట్ క్రీడల్లో నిలబెట్టాలని కోరారు. అనంతరం క్రికెట్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకప్పును గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ గౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ వేల్పుల రమేష్, సీనియర్ క్రీడాకారులు ఎండి రజాక్, క్రీడాకారులు మల్లేశం, పవన్, రాజేష్, భువన్, సాయికిరణ్, సాయి చరణ్, విజయ్, వినయ్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పౌరుల్ని అందించేది ఉపాధ్యాయులే..

-ప్రిన్సిపాల్ ఎస్.బుచ్చిబాబు



నవతెలంగాణ-దుబ్బాక

విద్యార్థుల్ని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించేది ఉపాధ్యాయులేనని ప్రిన్సిపాల్ ఎస్.బుచ్చిబాబు స్పష్టం చేశారు. శనివారం దుబ్బాక మున్సిపల్ పరిధి లచ్చపేటలోని మోడల్ స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నైతిక విలువలు,పెద్దల పట్ల గౌరవం, సమాజానికి మంచి చేయాలన్న దృఢ సంకల్పాన్ని కలిగించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఇంటి ముందర నిలిపిన బైకుకు నిప్పు

నవతెలంగాణ-దుబ్బాక



ఇంటి ముందర నిలిపి ఉంచిన బైకుకు గుర్తు తెలియని దుండగులు నిప్పంటించడంతో బైక్ దగ్ధమైన ఘటన దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట 12 వార్డులో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే వార్డుకు చెందిన కోదారి నరేష్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్నాడు. రోజులాగే తన ఫ్యాషన్ ప్రో బైక్ ను ఇంటి ముందర నిలిపి ఉంచాడు. శుక్రవారం అర్ధరాత్రి మంటల్లో తన బైక్ కాలడాన్ని చూసి నీటితో ఆర్పివేసాడు. బాధితుడు నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.

రంజాన్ సందర్భంగా పనివేళలో మినహాయింపు

-ఏసీఎల్ శ్రీనివాస్ రావు

నవతెలంగాణ-సిద్ధిపేట



జిల్లాలో ఉన్న దుకాణాలు, హెూటళ్ళు, వ్యాపార సంస్థలు ఈనెల 31 వరకు పని వేళలు, వారాంతపు సెలవు, నేషనల్ హాలిడే నుంచి మినహాయింపు ఇచ్చినట్లు జిల్లా సహాయ కార్మిక కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ కమీషనర్ సంజయ్ కుమార్ ఉత్తర్వుల మేరకు ఈనెల 2 నుంచి 31 వరకు రంజాన్ నెల సందర్భంగా పనివేళల్లో మినహాయింపులు ఇచ్చినట్లు తెలిపారు. పని సమయం 8 గంటలు దాటితే ఓవర్ టైం వేజెస్ ఇవ్వాలని, బాల కార్మికులను పని చేయించకూడదని సూచించారు. ఈ అవకాశాన్ని వ్యాపార సంస్థలు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గజ్వేల్ కేంద్రంగా కోటి తలంబ్రాల దీక్ష ప్రారంభం

నవతెలంగాణ-గజ్వేల్



శ్రీరామనవమి భద్రాచలంలో సీతారాముల కళ్యాణంలో గోటితో ఒలిచిన తలంబ్రాలు మాత్రమే వాడుతారు. ఈ గోటి తలంబ్రాల అవకాశం తెలంగాణ నుంచి గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజానికి దక్కింది. కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమం శనివారం కృష్ణాలయంలో జరిగిన కార్యక్రమానికి ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జశ్వంత్ రెడ్డి, యెల్లు రాంరెడ్డి, పేర్ల శ్రీనివాస్, యెలగందుల రాంచంద్రం ఉప్పల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నవతెలంగాణ-మద్దూరు : అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని ధర్మారం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్, తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొండూరి స్వప్న,(30) 2018లో లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర నరసింహులుతో వివాహం జరిగింది. వారిద్దరి మధ్య విభేదాలు రావడంతో వారిద్దరు విడిపోయారని తెలిపారు. 2023లో ధర్మారం గ్రామానికి చెందిన కొండూరి కనకయ్యతో స్వప్న, వివాహం జరిగినట్లు తెలిపారు. వివాహం జరిగిన తర్వాత పిల్లలు కాకపోవడంతో అలాగే అనారోగ్యంతో బాధపడుతూ ఉండేదని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ ఫిబ్రవరి 23న ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడడంతో గమనించిన కుటుంబ సభ్యులు ఆర్విఎం ఆసుపత్రి వంటిమామిడికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి సోదరుడు సోము యాదగిరి, ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మదిన ఫంక్షన్ హాల్‌ను జియావుద్దీన్ అసిఫ్‌కు అప్పగింత

నవతెలంగాణ-సిద్ధిపేట : తంజీమ్ ఉల్ మసాజిద్ సిద్దిపేట లీగల్ కమిటీ సెలక్షన్ బాడీకి మదీనా ఫంక్షన్ హాల్‌ను హైకోర్టు ఆర్డర్ ప్రకారం మున్సిపల్ కమీషనర్, పోలీసు శాఖ బందోబస్తు మధ్య శనివారం అప్పగించారు. ఈ సందర్భంగా అధికారులు కమిటీ అధ్యక్షు లు జియావుద్దీన్ ఆసిఫ్ కి ఫంక్షన్ హాల్ అప్పగిస్తున్నట్లు పత్రాలు అందించారు.

మోరీలు తీస్తలేరు.. ఫాగింగ్ చేస్తలేరు..!





- ఎండలు దంచికొడుతున్నా.. దోమలతో అవస్థలు
- సిబ్బంది తీరుపై విమర్శలు..
- లైట్ తీసుకుంటున్న మున్సిపల్ ఆఫీసర్లు

దుబ్బాక మున్సిపల్‌లో దోమల బెడద ఎక్కువైంది. సాధారణంగా వానకాలంలో దోమల విజృంభణకు ఆస్కారం ఉండగా ఎండకాలంలోనూ ఆ తిప్పలు తప్పడం లేదు. డ్రైనేజీల్లో చెత్తాచెదారం తొలగించడం, దోమలు వ్యాప్తి చెందకుండా చూడాల్సిన మున్సిపల్ సిబ్బంది నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారనే విమర్శలున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపమే ఇందుకు ముఖ్యకారణంగా తెలుస్తున్నది. మున్సిపల్ సిబ్బందిపై తీవ్ర విమర్శలు ఉన్నప్పటికీ, అధికారులు మాత్రం లైట్ తీసుకుంటున్నారు.



నవతెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని పలు వార్డులు, కాలనీల్లో మురుగుకాల్వలు దోమలకు నిలయంగా మారాయి. సిబ్బంది డ్రైనేజీలు క్లీన్ చేయకపోవడంతో దోమల బెడద ఎక్కువైంది. ప్రస్తుతం ఎండలు దంచి కొడుతున్నా క్షేత్రస్థాయి సిబ్బంది సక్రమంగా పని చేయకపోవడంతో దోమల మోత ఎక్కువవుతుంది. పట్టణ కేంద్రంలో 800 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నాయి. ఈ సముదాయంలోని 29వ, 57వ బ్లాకుల వద్ద మురుగునీరు, సెప్టిక్ ట్యాంక్‌లు నిండి రోడ్లపై పారుతున్నాయి. దీంతో దుర్గంధం, దోమల మోతతో పాటుగా రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉంది.

అరకొర సిబ్బందితో ఇబ్బంది...

దుబ్బాక మున్సిపల్ పరిధిలో 20 వార్డులు 34 వేల జనాభా ఉంది. డ్రైనేజీ క్లీన్ చేయడం, చెత్త సేకరణ, తరలింపు, శానిటేషన్ విభాగంలో మొత్తంగా 150 -160 మంది పారిశుద్ధ్య కార్మికులు ఉండాలి, కానీ ప్రస్తుతం 37 మంది పారిశుధ్య కార్మికులు, 9 మంది డ్రైవర్లు ఉన్నారు. ఉదయం 5 నుంచి 10 వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు రెండు షిఫ్టుల్లో వీరు పని చేస్తున్నారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఒక్కరే ఉండగా అతను ఇన్చార్జిగానే పనిచేస్తున్నారు. 20 మంది జవాన్లకు ఇద్దరే ఉన్నారు. చెత్త సేకరణకు 20 ఆటోలకు గాను కేవలం 9 ఆటోలు, 2 ట్రాక్టర్లు, 2 దోజర్లున్నాయి. వాటిలో 3 ఆటోలు రిపేర్‌లో ఉన్నాయి.

నెలలు గడుస్తున్నా క్లీన్ చేయడం లేదు

మున్సిపల్ పరిధిలోని లచ్చపేట, దుంపలపల్లి, ధర్మాజీపేట, చెల్లాపూర్, మల్లాయిపల్లి, చేర్వాపూర్ వార్డుల్లో, పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ల సముదాయం వద్ద కొంతకాలంగా మోరీలు తీసేందుకు ఎవరూ రాకపోవడంతో దోమలు పెరిగి జనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురికి కాలువలు క్లీన్ చేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త లాంటివి తొలగించడం లాంటి పనులు చేయడం లేదు. నెలలు గడుస్తున్నా మున్సిపల్ సిబ్బంది ఇటు వైపు చూడకపోవడంతో స్థానికులే ఇండ్ల ముందున్న మోరీలను క్లీన్ చేసుకుంటున్నారు. కానీ, ఆఫీసర్లు మాత్రం ప్రతి వార్డును కవర్ అయ్యేలా పనులు చేయిస్తున్నామంటున్నారు.

ఏటా రూ.6 లక్షల ఖర్చు...

దుబ్బాక మున్సిపల్ పరిధిలో ఏటా శానిటేషన్, దోమల నియంత్రణకు జనరల్ ఫండ్ ద్వారా రూ.6 నుంచి రూ.7 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు. ప్రధానంగా ఫాగింగ్ చేసేందుకు కెమికల్స్, వెహికల్ పెట్రోల్‌లకు కూడా పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తున్నారు. అయినా క్షేత్రస్థాయిలో ఫాగింగ్ మాత్రం చేయడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఫిర్యాదు చేస్తే లేదా పైరవీలు చేస్తేనో నామమాత్రంగా ఫాగింగ్ చేసి వెళ్తున్నారని చెబుతున్నారు. దోమల నియంత్రణ చర్యలు చేపట్టి.. సక్రమంగా డ్రైనేజీలు తీయించడంతో పాటుగా ఫాగింగ్ చేయించడంపై దృష్టి పెట్టాలని మున్సిపల్ ప్రజలు కోరు తున్నారు. ఫాగింగ్ మిషన్ ఒక్కటే ఉండటం గమనార్హం.

రాత్రయితే దోమలతో ఇబ్బంది పడుతున్నం..

మా ఏరియాలో మోరీలు క్లీన్ చేయడం లేదు. ఆరు నెల్లకో, ఏడాదికి ఒసారి వచ్చి నామమాత్రంగా పనులు చేసిపోతున్నారు. మురికి కాల్వలు నిండి రోడ్లపై పారుతున్నాయి. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. దుర్గంధం భరించలేకపోతున్నాం. కనీసం దోమల పొగ కూడా కొడుతలేరు. చిన్న పిల్లలు ఇబ్బంది పడుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. కనీసం వారానికోసారైనా ఫాగింగ్ చేసి, మురుగు కాల్వలు క్లీన్ చేయిస్తే బాగుంటుంది. రాత్రయిందంటే చాలు దోమలతో యుద్ధం చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

-బీ.రాజు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాసి

వెంటనే చర్యలు తీసుకుంటాం

దోమల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ చేస్తున్నాం. వెంటనే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటాం.

-మున్సిపల్ కమిషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి

ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సిద్ధిపేట

విద్యా సంవత్సరం ముగియకముందే ముందస్తు అడ్మిషన్లు చేసుకుంటున్న కార్పొరేట్ ప్రయివేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు అభిషేక్ భాను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముందస్తు అడ్మిషన్ల పేరిట లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని, వారి పైన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో విచ్చలవిడిగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నిరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని, జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు భారీ అసత్యపు కటౌట్‌లు, సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు ఎందుకు స్పందిస్తాలేరని ప్రశ్నించారు. విద్యాశాఖ అధికారులకు కార్పొరేట్ విద్య సంస్థల నుంచి ఆర్థిక సహకారం అందుతుందా అని అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ అధికారుల కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తామని, పాఠశాల ముందు ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తాడూరి భరత్ కుమార్, కోనేరు ప్రవీణ్ కుమార్, జిల్లా సహాయకార్యదర్శి మైసంపల్లి రాహుల్, చెప్యాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



సైన్స్ దినోత్సవంలో పాల్గొన్న మహిళా డిగ్రీ విద్యార్థులు

నవతెలంగాణ-గజ్వేల్

జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సైన్స్ విద్యార్థినులు బొల్లారం, సికింద్రాబాదులోని రాష్ట్రపతి నిలయం వారు నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్శనలో సైన్స్ విద్యార్థినిలు వర్క్ షాపులో వివిధ జాతీయ సైన్స్ ఇన్స్టిట్యూట్‌లకు చెందిన శాస్త్రవేత్తలతో ఇంటరాక్షన్‌లో పాల్గొన్నారు. ఎస్ ఆర్ఎస్‌సీ, ఎన్ఐఎన్, ఐఐసీటీ, సీడీఎఫ్డీ, హైదరాబాద్ విభాగాల వాళ్ళు ఏర్పాటు చేసిన రీసెర్చ్‌లకు సంబంధించిన స్టాల్స్ ను సందర్శించి నూతన ఆవిష్కరణల గూర్చి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రంలో నూతన ఆవిష్కరణల దిశగా విద్యార్థినులు ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ సందర్శనలో వివిధ సైన్స్ విభాగాల అధ్యాపకులు పి.శ్రీలత, డాక్టర్ జె.ఉమారాణి, ఎం.ఎం.లక్ష్మి, డాక్టర్ కె సరోజ, డాక్టర్.ఆర్.సునీత, డాక్టర్ డి.శ్రీలత, డి.శృతి పాల్గొన్నారు.



జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల హర్షం

నవతెలంగాణ-తొగుట



తమపైన నమ్మకంతో జిల్లా అధ్యక్షుడు ఎన్ను కోవడం హర్షించదగ్గ విషయమై చెన్ను శ్రీనివాస రావు అభిప్రాయం వ్యక్తం చేశారు. శుక్రవారం జరిగిన గెజిటెడ్ అధికారుల సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు ఆయన తెలిపారు. సిద్దిపేట జిల్లా గెజిటెడ్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య అతిథులుగా గెజిటెడ్ అధికారుల సంఘం సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఏలూరు శ్రీనివాస రావు, తదితరులు విచ్చేసారని అన్నారు. అన్ని శాఖల ఉద్యోగులు ఏకతాటిపైకి వస్తేనే జిల్లాలోని అన్ని శాఖల మధ్య మరింత సమన్వయంతో పనిచేసి జిల్లాను అభి వృద్ధి పథంలో నడిపించాడానికి సాధ్యపడుతుందని తెలిపారు. సిద్దిపేట జిల్లాను అభి వృద్ధిలో రాష్ట్రానికి ఆదర్శంగా ముందువరసలో నిలపడానికి మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమ పైన నమ్మకంతో ఎన్నుకొన్న ఉద్యోగులకు ధన్యవాదాలు తెలుపుతూ వారికి నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామని తెలియజేశారు.

సామర్థ్యాలు సాధించుటలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

నవతెలంగాణ-చేర్యాల

విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేందుకు ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రం పెద్దమ్మ గడ్డలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం టీఎల్ఎం (టీచర్ లర్నింగ్ మెటీరియల్) మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. టీఎల్ఎం అనేటువంటివి ప్రతి ఉపాధ్యాయుడు ఉపయోగిస్తూ బోధన చేసినట్లయితే విద్యార్థులకు పాఠ్య బోధన 100 శాతం అర్థం చేసుకొని ఫలితాలను పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రచ్చ కిష్టయ్య, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు వై .నర్సింహులు, రామస్వామి. రంగనాథ్, బి. భాస్కర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. ఐలయ్య, బి .నాగమణి, పీవీ చంద్రశేఖర్ రావు తోపాటు మండలంలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా నోడల్ అధికారి, డైరెక్టర్ కమర్షియల్ సాయిబాబా

నవతెలంగాణ-సిద్ధిపేట



వేసవి కాలం దృష్ట్యా ఎక్కడ కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా నోడల్ అధికారి, డైరెక్టర్ కమర్షియల్ సాయిబాబా విద్యుత్ అధికారులకు సూచించారు. శనివారం పట్టణంలోని ఎస్ఈ కార్యాలయంలో టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషరాఫ్ అలీ ఫరూక్ ఆదేశాల మేరకు జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడా రైతులకు, గ్రామాల్లో ప్రజలకు విద్యుత్ అంతరాయం కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని, ఇట్టి వేసవిలో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూస్తామని చెప్పారు. రైతులు గాని లేదా వినియోగదారులు ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకువస్తే త్వరగా పరిష్కారం చేస్తామని తెలిపారు. ప్రజలకు, వ్యాపారస్తులకు, పరిశ్రమల వారికి నాణ్యమైన విద్యుత్ అందించడానికి అన్ని చర్యలు తీసుకున్నామని, అధికారులు కూడా సమస్యలపై వెంటనే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ చంద్రమోహన్, డివిజనల్ ఇంజినిర్ రామచంద్రయ్య, విద్యుత్ శాఖ అధికారులు శ్రీనాథ్, ముత్తయ్య పండరి, తదితరులు పాల్గొన్నారు.

రఘు మీడియామిని వెంటనే విడుదల చేయాలి

- పౌర హక్కుల సంఘం నేతల డిమాండ్

నవతెలంగాణ-సిద్ధిపేట



ఫిబ్రవరి 27న అక్రమంగా అరెస్టు చేసిన మూలవాసి బచావో మంచ్ నేత రఘు మీడియామిని వెంటనే విడుదల చేయాలని సీఎల్సీ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ భూపతి డిమాండ్ చేశారు. శనివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 2024 అక్టోబర్ 30న మూల్వాసి బచావో మంచ్ను నిషేధించింది. నిషేధం నాలుగు నెలల తర్వాత ఫిబ్రవరి 27న ఛత్తీస్ ఘడ్, దంతెవాడ జిల్లాలో రఘుమిడి యామిని అరెస్టు చేయడాన్ని పౌరహక్కుల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదనీ, పౌరహక్కుల సంఘం నిషేధం విధించడాన్ని ఖండిస్తూన్నమని అన్నారు. ప్రజా స్వామికంగా, గాందేయవాదంగా, శాంతియుతంగా ఉద్యమి స్తున్న మూల్‌అవాసి బచావో మంచ్ అనేక నిర్బంధాలను, అరెస్టులను ఎదుర్కుంటూనే 35 చోట్ల అందోళలను కోసాగిస్తున్నారన్నారు. అరెస్టు చేసిన రఘును వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు బాబురావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు అన్ని అంశాలపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



చిన్నారులకు పాఠశాల వాతావరణంలో చదువుతో పాటు అన్ని అంశాలపై సాంస్కృతిక విషయాలపై అవగాహన కలిగి ఉండాలని వికాస్ హై స్కూల్ ప్రిన్సిపల్ మధుమోహన్ అన్నారు. శనివారం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఐపీఎస్, ఐఏఎస్, లాయర్ డాక్టర్ టీచర్ సైంటిస్ట్ వంటి వివిధ అంశాలపై వేషాదరణ వేయించి సాంస్కృతిక కార్యక్రమాలతో అలరింపజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. చిన్నతనం నుండే సమాజంలో విలువైన వ్యక్తులపైన, అంశాలపైన అవగాహన కలిగి ఉండేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కీలక పాత్ర పోషిస్తున్న వ్యవస్థ గురించి వ్యక్తుల గురించి చిన్నారులకు వేషధారణ ద్వారా అవగాహన కల్పించడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్ర లను అందజేశారు. కార్యక్రమంలో సీబీఎస్సీ ప్రిన్సిపల్ డాక్టర్ ఉమా, డైరెక్టర్ ప్రత్యూష, ఉపాధ్యాయ బృందం రవి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యూచర్ ప్రాపర్టీ సంస్థకు 15 మంది ఎంపిక

నవతెలంగాణ-సిద్ధిపేట



యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, రియల్ ఎస్టేట్ సంస్థ ఫ్యూచర్ ప్రాపర్టీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 35 మందికి 6 రోజుల శిక్షణ పూర్తి చేసుకొని, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్యామ్ సుందర్ ఇంటర్వ్యూ చేసి చురుకైన 15 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించినట్లు సంస్థ డైరెక్టర్ రాజ లింగం తెలిపారు. ఈ సందర్భంగా శ్యామ్ సుందర్ మాట్లడుతూ.. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అతి తక్కువ సమయంలో ఎక్కువ సంపాదన ఉంటుదని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత కూడా చాలా మంది నిరుద్యోగంతో ఇబ్బందికి గురి అవుతున్నారని, అలాంటి వారికి ఉపాధి కల్పించాలని శనివారం 15 మందికి నియామక పత్రాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సిబ్బంది నజీం, నాగ రాజు, ప్రశాంత్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్స్ అండ్ జేసీబీ ఓనర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో ట్రాక్టర్స్ అండ్ జేసీబీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా వేముల కనకయ్య ఉపాధ్యక్షులుగా పుట్ట మల్లేశం, దోమల మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా అక్బర్, కోశాధికారిగా చిలుముల పరశు రాములు, గౌరవ అధ్యక్షులుగా చిలుముల శివకుమార్, తిరుపతి స్వామి, సహాయ కార్యదర్శిగా ఉనుగూరి జైపాల్, సలహాదారులుగా పుట్ట కనకయ్య, పంజ కనకయ్య, తుప్పుడు మల్లేశం, మోతుకు ఆంజనేయులు, కొరిమి శ్రీశైలం లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో శ్రీరాములు, తుప్పుడు చంద్రం, కుసుంబ శ్రీను, జేశెట్టి సురేష్, నర్సింలు, మిద్దె సురేష్, రొడ్డ శేఖర్, జక్కుల కనకయ్య, జగపతి నర్సింలు, వెంకటేష్, రొడ్డ మల్లేశం, కుసుంబ యాదగిరి, బూర్గుల రాజు, కొరిమి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.